# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 105 పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం- 17 - ఏప్రిల్ - 2025


## ఇకనైనా సోయి తెచ్చుకోండి..
## సీఎం రేవంత్‌కు కేటీఆర్ చురకలు



★ సుప్రీంకోర్టు ఉత్తర్వులు హైదరాబాద్‌తో పాటు తెలంగాణ పర్యావరణ పరిరక్షణకు గొప్ప ఊతమని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

★ గొంతులేని మూగజీవాల కోసం, చెట్ల కోసం, పర్యావరణం కోసం అండగా నిలబడిన హైదరాబాద్

★ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు.


## జపాన్ చేరుకున్న రేవంత్ రెడ్డి .
## ఎయిర్ పోర్ట్ లో సాదరపూర్వక స్వాగతం ..

- ఎనిమిది రోజుల పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి జపాన్ చేరుకున్నారు.
- పర్యటనలో ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో 2025లో పెవిలియన్‌ను ప్రారంభిస్తారు.
- తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలు ప్రభుత్వ పరంగా ఇస్తున్న పలు రాయితీలను వివరించనున్నారు..
- రేవంత్ ఈ అంశంలో పకడ్బందీ చర్యలు తీసుకుంటే, జపాన్ పర్యటన తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర




నారిటా - జపాన్ - ఎనిమిది రోజుల పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి జపాన్ చేరుకున్నారు. నిన్న రాత్రి హైదరాబాద్ నుంచి బయలు దేరిన బృందం ఈ రోజు మధ్యాహ్నం నారిటా ఎయిర్‌పోర్ట్ దిగారు . విమానాశ్రయంలో ఆయనకు సాదరపూర్వక స్వాగతం పలికారు అక్కడి అధికారులు..కాగా ఆయన పర్యటన ఈ నెల 22 వరకు కొనసాగనుంది. ఈ పర్యటనలో భాగంగా టోక్యో, మౌంట్ ఫుజి, ఒసాకా, హిరోషిమాలో పర్యటించనున్నారు. ఆయనతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఇతర అధికారులు కూడా ఉన్నారు..ఇక ఈ పర్యటనలో ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో 2025లో పెవిలియన్‌ను ప్రారంభిస్తారు. ఈ ఎక్స్‌పోలో రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం, సాంకేతిక సహకారాన్ని పెంపొందించడం ప్రధాన లక్ష్యం. ఈ పర్యటన ఫలితాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తున్నది. ఈ సందర్భంగా రేవంత్ బృందం వివిధ రంగాలకు చెందిన పారిశ్రామిక వేత్తలతో భేటి కానుంది.. వారికి తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలు ప్రభుత్వ పరంగా ఇస్తున్న పలు రాయితీలను వివరించనున్నారు..

## అబద్ధాల ప్రవాహాన్ని ఆపి.. ప్రజల ఇళ్లకు
## తాగునీటిని పారించండి..
### ముఖ్యమంత్రికి హరీశ్‌రావు సూచన




- వేసవి నేపథ్యంలో రాష్ట్రంలోని పలుచోట్ల భూగర్భజలాలు తగ్గడం, నీటి ఎద్దడి పెరగడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు.
- ఇన్నాళ్లు సాగు నీళ్ల కోసం రైతుల గోస పడితే.. ఇప్పుడు తాగు నీళ్ల కోసం ప్రజల ఘోష పడాల్సి వస్తుందని అన్నారు.
- కాంగ్రెస్ పాలనలో పొలాలు తడారిపోతున్నాయని.. ప్రజల బతుకులు ఎడారి అయిపోతున్నాయని ఆవేదన చెందారు.

## రూ.98,000 దాటిన
## బంగారం ధర



**ఒక్కరోజులోనే రూ. 1,650 పెరిగిన పసిడి ధర**

**హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో రూ.97,700 పలికిన పసిడి**

**రూ.1 ,900 పెరిగిన కిలో వెండి ధర**

బంగారం ధర సరికొత్త గరిష్ఠ స్థాయికి చేరుకుంది. 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.98 వేలు దాటింది. ఢిల్లీలో ఒక్కరోజులోనే రూ. 1,650 పెరిగి రూ.98,100 ను తాకింది.

## 16వ ఆర్థిక సంఘానికి రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై
## ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజంటేషన్

**రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శన**

**రాష్ట్ర పురోగతిపై ఫొటో ఎగ్జిబిషన్ ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించిన సీఎం చంద్రబాబు**

**స్వర్ణాంధ్ర-2047 విజన్‌తో పది సూత్రాల ప్రణాళిక అమలు చేస్తున్నాం.**




అమరావతి : రాష్ట్రానికి వచ్చిన 16వ ఆర్థిక సంఘానికి సీఎం చంద్రబాబు నాయుడు వివిధ అంశాలపై వీడియో ప్రజంటేషన్ ఇచ్చారు. వీటిలో ఏపీ ఏపీ వృద్ధికి అనుకూలతలు, స్వర్ణాంధ్ర-2047 విజన్, వినూత్న కార్యక్రమం పీ4 వంటి తదితర అంశాలు ఉన్నాయి.

### ఏపీ వృద్ధికి అనుకూలతలు..

అతిపెద్ద తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ తూర్పు దేశాలకు గేట్‌వేగా ఉంది. 3 పారిశ్రామిక కారిడార్లు, విశాఖ-చెన్నయ్, చెన్నై-బెంగళూరు, బెంగళూరు-హైదరాబాద్ కారిడార్లు ఉన్నాయి. 6 పోర్టులు, 7 ఎయిర్ పోర్టులు ఉన్నాయి. దేశ ఎగుమతుల్లో 5.8 శాతం రాష్ట్రం నుంచే అవుతున్నాయి. బ్లూ ఎకానమి, ఐటీ, నాలెడ్జ్ ఎకానమి, క్వాంటమ్ వ్యాలీ, డ్రోన్, ఐఓటీ, బ్లాక్ చెయిన్ వంటి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో రాష్ట్రం ముందుంది. గ్రీన్ హైడ్రోజన్, సోలార్, అమోనియా... ఇలా గ్రీన్ ఎనర్జీకి ఏపీ హబ్‌గా ఉంది. అటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాలు అమరావతికి చేరువలో ఉన్నాయి. ఈ నాలుగు నగరాలను కలుపుతూ దక్షిణ భారతదేశం మరింత అభివృద్ధి చెందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తే వికసిత్ భారత్ లక్ష్యంలో భాగం అవుతుంది.

### స్వర్ణాంధ్ర-2047 విజన్..

భారతదేశాన్ని 2047 కల్లా వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు విజన్ రూపొందించుకున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

## అమరావతికి రూ. 47,000 కోట్లు అవసరం:
## సీఎం చంద్రబాబు





**అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు రూ. 77,249 కోట్లు**

**47వేల కోట్లు అవసరమవుతాయని 16వ ఆర్థిక సంఘానికి సీఎం చంద్రబాబు వెల్లడించారు.**

రాజధాని అమరావతికి ఇంకా రూ. 47వేల కోట్లు అవసరమవుతాయని 16వ ఆర్థిక సంఘానికి సీఎం చంద్రబాబు వెల్లడించారు. రాజధానిలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు రూ. 77,249 కోట్లు అవసరం కాగా... వరల్డ్ బ్యాంక్, హడ్కో, కేఎఫ్‌డబ్ల్యూ డెవలప్మెంట్ బ్యాంక్ ద్వారా ఫండింగ్ రూ. 31,000 కోట్లు సమకూరాయని తెలిపారు. ఇంకా కావాల్సిన నిధులు రూ.47,000 కోట్లు అని వివరించారు.

ఆంధ్రప్రదేశ్ అవసరాలు ఇవే..

1. పోలవరం-బనకచర్ల అనుసంధానం 2. తాగునీటి ప్రాజెక్టులు 3. ఐదు పర్యాటక హబ్‌లు(అమరావతి, విశాఖపట్నం, అరకు, తిరుపతి, రాజమహేంద్రవరం)

## తెలంగాణలో
## భారీ వర్షాలు..



- తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి.
- వాతావరణంలో తేమ సైతం లేకుండా పోయింది.
- దీంతో ప్రజలు ఓ విధమైన అసౌకర్యానికి గురవుతున్నారు. అలాంటి వేళ..
- వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు ఓ తీపి కబురు చెప్పింది. ఉరుములు, మెరుపుతో వర్షాలు కురుస్తాయిన వాతవరణ కేంద్రం వెల్లడించింది.

హైదరాబాద్, ఏప్రిల్ 16: తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో బుధవారం ఉరుములు మెరుపులతో

## వైఎస్ జగన్ హెలికాప్టర్ ఘటన
## విచారణకు హాజరైన పైలట్, కోపైలట్

- ఈ నెల 8న జగన్ శ్రీ సత్యసాయి జిల్లాలో పర్యటన సందర్భంగా రెచ్చిపోయిన వైఎస్సార్సీపీ శ్రేణులు
- జగన్ హెలికాప్టర్ వద్ద హల్?చల్, పోలీసులపై రాళ్లదాడి



అమరావతి : ఈ నెల 8న శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో జగన్ పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ వద్ద జరిగిన పరిణామాలపై పోలీసుల విచారణకు పైలట్, కోపైలట్‌లు హాజరయ్యారు. ఆ పర్యటనకు చిప్సాన్ ఏవియేషన్‌కు చెందిన హెలికాప్టర్‌ను వైఎస్ జగన్ వినియోగించారు. దీంతో ఆ సంస్థ పైలట్ అనిల్‌కుమార్, కోపైలట్ శ్రేయజ్ జైన్‌ను విచారణకు రావాల్సిందిగా పోలీసులు మంగళవారం నోటీసులు ఇచ్చారు. దీంతో నేడు వారు విచారణకు హాజరయ్యారు. సత్య సాయి జిల్లా సికేపల్లి పోలీస్ స్టేషన్?లో విచారణకు హాజరయ్యారు. ధర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్, సీకెపల్లి సీఐ శ్రీధర్?లు పైలెట్, కో పైలట్లను విచారిస్తున్నారు. ఆరోజు జరిగిన పరిణామాలపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో హత్యకు గురైన వైఎస్సార్సీపీ కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ ఇటీవల గ్రామానికి వచ్చారు. వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. అక్కడ దిగిన వెంటనే వైఎస్సార్సీపీ శ్రేణులు బారికేడ్లను తోసుకుని జగన్‌ను చుట్టుముట్టాయి. ఈ సందర్భంగా హెలికాప్టర్ విండ్ షీల్డ్ దెబ్బతిందని, ప్రభుత్వం,

## అమెరికాపై సరికొత్త ఆయుధాన్ని
## ప్రయోగిస్తున్న డ్రాగన్.

- అమెరికా చైనా మధ్య ట్రేడ్ వార్ పీక్స్‌కి వెళ్తోంది.
- టారిఫ్‌లలో ఇరు దేశాలు తగ్గబోమని తేల్చేస్తూ..
- ఉద్రిక్త పరిస్థితులను అంతకంతకు పెంచుతున్నాయి.
- ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా చైనా మధ్య వాణిజ్య యుద్ధం రోజురోజుకి ముదురుతోంది.




ఢిల్లీ: ఈ క్రమంలో చైనా కీలక ఖనిజాల ఎగుమతిని నిలిపివేసింది. వెపన్స్, ఎలక్ట్రానిక్స్, కార్లు, విమానాలు, సెమీ కండక్టర్ల తయారీలో కీలకమైన ఖనిజాల ఎగుమతులను నిలిపివేసింది. చైనా కొత్త ఎగుమతి విధానాన్ని రూపొందిస్తుండటంతో అమెరికా ఇబ్బందికర పరిస్థితుల్లో పడటం ఖాయంగా కనిపిస్తోంది. ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా చైనా మధ్య వాణిజ్య యుద్ధం రోజురోజుకి ముదురుతోంది. ఈసారి చైనా ఓ కొత్త ఆయుధాన్ని బయటకు తీసింది. అదే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్. ఈ ఖనిజాలు లేకుంటే ఆధునిక ప్రపంచ స్తంభించిపోతుంది. కార్ల తయారీ నుంచి క్షిపణుల వరకు.. స్మార్ట్ ఫోన్ల నుంచి విమానాల వరకు.. ప్రతిదీ ఈ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌తోనే తయారవుతాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా వస్తువులపై ప్రతీకార పన్నులు పెంచడంతో డ్రాగన్ కంట్రీకి కోపం వచ్చింది. రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఎగుమతి నిలిపివేసింది. దీంతో అమెరికాలో ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, ఆయుధ పరిశ్రమలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. ప్రపంచంలో 90-శాతం రేర్ ఎర్త్ ఎలిమెంట్స్

# అబద్ధాల ప్రవాహాన్ని ఆపి.. ప్రజల ఇళ్లకు తాగునీటిని పారించండి..

వేసవి నేపథ్యంలో రాష్ట్రంలోని పలుచోట్ల భూగర్భజలాలు తగ్గడం, నీటి ఎద్దడి పెరగడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు సాగు నీళ్ల కోసం రైతుల గోస పడితే.. ఇప్పుడు తాగు నీళ్ల కోసం ప్రజల ఘోష పడాల్సి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో పొలాలు తడారిపోతున్నాయని.. ప్రజల బతుకులు ఎడారి అయిపోతున్నాయని ఆవేదన చెందారు. కాంగ్రెస్ నాయకులు ముందుచూపు లేమి, నిర్లక్ష్యంతో ప్రాజెక్టులో నీళ్లు ఒడిసిపట్టలేదని.. చెరువులు నింపలేదని, భూగర్భ జలాలు పెంచలేదని హరీశ్‌రావు తెలిపారు. ఇప్పుడు మిషన్ భగీరథ ద్వారా నీళ్ళు సరఫరా చేయడం లేదని అన్నారు. కేసీఆర్ ఇంటింటికీ నల్లాలు ఏర్పాటు చేసి తాగు నీళ్లిస్తే, రేవంత్ రెడ్డి కనీసం ఆ పథకాన్ని కొనసాగించలేక పోతున్నాడని విమర్శించారు. ఉమ్మడి పాలన నాటి బిందెలు, డ్రమ్ములు మళ్లీ రోడ్లపై కనిపిస్తున్నాయని తెలిపారు. తెలంగాణ ఆత్మగల్ల పాలకుడికి, తెలంగాణ ప్రయోజనాలు పట్టని పాపాత్ముడికి ఉన్న తేడా ఇది అని వివరించారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కృత్రిమ కరువు అని హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలనావైఫల్యం తెచ్చిన ప్రజల కన్నీటి' కరువు అని అన్నారు. ఇకనైనా, ముఖ్యమంత్రి, మంత్రులు అబద్దాల ప్రవాహాన్ని పారించడం మానేసి, ప్రజల ఇళ్లకు తాగు నీటిని పారించాలని సూచించారు.

# తెలంగాణలో భారీ వర్షాలు..

కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు, మరికొన్ని జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. రానున్న రెండు రోజులు పలు జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతోపాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే సూచనలున్నాయని పేర్కొంది. రాగల మూడు రోజులు అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందంది. నిన్న నైరుతి బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టం నుంచి 1.5 కి.మీ.ఎత్తులో కొనసాగిన ఉపరితల చక్రవాత ఆవర్తనం.. ఈ రోజు బలహీన పడిందని వాతావరణ కేంద్రం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. మరోవైపు మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం కురిసింది. అయితే ఈ వర్షం ఆగగానే.. మళ్లీ ఎండలు యథావిధిగా వచ్చేశాయి. బుధవారం సైతం హైదరాబాద్ మహానగరంలో ఉదయం నుంచి ఎండలు మండిపోయాయి. మధ్యాహ్నం వరకు ఇదే పరిస్థితి ఉన్న సంగతి తెలిసిందే. ఇక వాతావరణంలో తేమ శాతం బాగా తగ్గిపోవడంతో.. ప్రజలు ఓ విధమైన అసౌకర్యానికి గురవుతున్నారు. ఇక నీటి ఎద్దడి సైతం ప్రజలను తీవ్ర ఇబ్బందికి గురి చేస్తోంది.

# రూ.98,000 దాటిన బంగారం ధర

సాయంత్రం 4.30 గంటలకు హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల పసిడి రూ.97,700 కు చేరుకుంది. వెండి ధర కూడా భారీగానే పెరిగింది. కిలో వెండి రూ. 1,900 పెరిగి రూ.99,400లకు చేరింది. మంగళవారం కిలో వెండి రూ. 97,500 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 3,318 డాలర్లకు చేరుకుంది. గోల్డ్ మన్ శాక్స్ అంచనా ప్రకారం బంగారం ధరలు ఈ ఏడాది చివరి నాటికి రూ. 1.25 లక్షలకు పెరిగే అవకాశం ఉంది. వాణిజ్య యుద్ధం, ట్రంప్ సుంకాల ప్రభావంతో బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి.

## ఇకనైనా సోయి తెచ్చుకోండి..

# సీఎం రేవంత్‌కు కేటీఆర్ విసుర్లు

హైదరాబాద్, ఏప్రిల్ 16: కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. కోర్టు ఆదేశాలను బీఆర్ఎస్ హృదయపూర్వకంగా స్వాగతం తెలుపుతోందన్నారు. కంచ గచ్చిబౌలిలో ధ్వంసం చేసిన అడవులను పునరుద్ధరించాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను స్వాగతించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్‌కు వన్యప్రాణులను కాపాడాలంటూ ఆదేశాలు ఇవ్వడం గొప్ప విజయమన్నారు. వన్యప్రాణుల పట్ల, పర్యావరణ పరిరక్షణకు పాటుపడే ప్రతి ఒక్కరికి దక్కిన విజయం ఇదన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు హైదరాబాద్‌తో పాటు తెలంగాణ పర్యావరణ పరిరక్షణకు గొప్ప ఊతమని చెప్పుకొచ్చారు. గొంతులేని మూగజీవాల కోసం, చెట్ల కోసం, పర్యావరణం కోసం అండగా నిలబడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు. 400 ఎకరాల కంచ గచ్చిబౌలి అడవిని కాపాడి, హైదరాబాద్ భవిష్యత్తు కోసం నిలబడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కేంద్ర సాధికారిక కమిటీ ఇచ్చిన సిఫార్సులను కూడా బీఆర్ఎస్ స్వాగితిస్తోందన్నారు.

### సీఎంకు చెడ్డ పేరు వచ్చేలా చేయను.. చేయబోను

కంచ గచ్చిబౌలిని ప్రైవేట్ పార్టీకి తాకట్టు పెట్టిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహారంలో ఆర్థిక అవకతవకలు జరిగే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసిన కేంద్ర సాధికారిక కమిటీ తమ పార్టీ వాదనను బలపరుస్తోందన్నారు. కంచ గచ్చిబౌలి భూముల తాకట్టు విషయంలో పదివేల కోట్ల రూపాయల అవినీతికి రేవంత్ రెడ్డి పాల్పడ్డారని చేసిన ఆరోపణలను మంత్రి పునరుద్ఘాటించారు.

# జపాన్ చేరుకున్న రేవంత్ రెడ్డి . ఎయిర్ పోర్ట్ లో సాదరపూర్వక స్వాగతం ..

ఇక అధునాతన సాంకేతికత, ఆర్థిక స్థిరత్వం కలిగిన దేశం కావడంతో, అక్కడి కంపెనీలతో ఒప్పందాలు తెలంగాణలో ఉద్యోగ అవకాశాలను సృష్టించవచ్చు. గతంలో రేవంత్ అమెరికా, దక్షిణ కొరియా పర్యటనల్లో 31,500 కోట్ల రూపాయల పెట్టుబడులను సాధించారు. ఈ నేపథ్యంలో, జపాన్ పర్యటన కూడా ఇలాంటి విజయాన్ని అందిస్తుందని ఆశాభావం ఉంది. ముఖ్యంగా ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో సహకారం పెరిగే అవకాశం ఉంది ఒసాకా ఎక్స్‌పోలో తెలంగాణ పెవిలియన్ ఏర్పాటు రాష్ట్రాన్ని అంతర్జాతీయంగా ప్రమోట్ చేసేందుకు దోహదపడుతుంది. ఈ వేదిక ద్వారా రాష్ట్ర సంస్కృతి, సామర్థ్యాలను ప్రదర్శించడం ద్వారా టూరిజం, వాణిజ్య రంగాల్లో అవకాశాలు మెరుగుపడతాయి. అదే సమయంలో, జపాన్‌తో సాంకేతిక భాగస్వామ్యం తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ అభివృద్ధికి ఉపయోగపడుతుంది. జపాన్ నైపుణ్య శిక్షణ, ఆవిష్కరణలలో ముందుండటంతో, ఈ సహకారం రాష్ట్ర యువతకు నూతన దిశను అందించవచ్చు. అయితే, ఈ పర్యటన విజయం అమలు తీరుపై ఆధారపడి ఉంటుంది. ఒప్పందాలు కాగితాలకే పరిమితం కాకుండా, ఆచరణలోకి వస్తేనే నిజమైన ఫలితాలు కనిపిస్తాయి. గతంలో పలు ప్రభుత్వాలు పెట్టుబడులు తెచ్చినప్పటికీ, అమలులో జాప్యం వల్ల ప్రయోజనం పూర్తిగా దక్కలేదు. రేవంత్ ఈ అంశంలో పకడ్బందీ చర్యలు తీసుకుంటే, జపాన్ పర్యటన తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది

# అమెరికాపై సరికొత్త ఆయుధాన్ని ప్రయోగిస్తున్న డ్రాగన్.

చైనాలోనే ఉత్పత్తి అవుతున్నాయి. అమెరికాలో ఒక్క గని మాత్రమే ఉంది. దీంతో అగ్రరాజ్యం పూర్తిగా చైనాపైనే ఆధారపడాల్సి వస్తోంది. శాశ్వత అయస్కాంతాల్ను, ఇతర ఉత్పత్తుల ఎగుమతిని కూడా చైనా నిలిపివేయడంతో వీటిని భర్తీ చేయడం అమెరికాకు కష్టమే. ఈ నిర్ణయం రెండు దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలను మరింత పెంచింది. కేవలం అమెరికాకు మాత్రమే కాకుండా మిగతా దేశాలకు కూడా చైనా ఎగుమతులు నిలిపివేసింది. ఖనిజాల తవ్వకం.. ప్రాసెసింగ్‌పై తన ఆధిపత్యాన్ని చూపించేందుకు చైనా ఈ నిర్ణయం తీసుకున్నట్టు క్లియర్‌గా కనిపిస్తోంది. అమెరికా కొన్ని రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ నిల్వ చేసినప్పటికీ.. అది సైనిక కాంట్రాక్టర్లకు శాశ్వతంగా సరఫరా చేయడానికి ఏమాత్రం సరిపోదు. హెవీ రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌పై ఆంక్షలు చాలా కీలకంగా మారాయి. అయస్కాంతాలు ఎలక్ట్రిక్ కార్లు, డ్రోన్లు, రోబోట్లు, క్షిపణులు, అంతరిక్ష నౌకలు, గ్యాసోలిన్-శక్తితో నడిచే కార్ల తయారీకి అవసరం. ఇవి జెట్ ఇంజన్లు, లేజర్‌లు, కార్ హెడ్‌లైట్లు, కొన్ని స్పార్క్ ప్లగ్‌లు, కెపాసిటర్‌ల తయారీకి అవసరం. ఇవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సర్వర్‌లు, స్మార్ట్‌ఫోన్‌లకు శక్తినిచ్చే కంప్యూటర్ చిప్‌లలోని విద్యుత్ భాగాలు. చైనా ఈ చర్యతో అమెరికాకు పెద్ద షాక్ ఇచ్చింది. అమెరికా ఈ పరిస్థితిని ఎలా ఎదుర్కొంటుందో చూడాలి..! చైనా ఆంక్షలతో అమెరికా ఏం చేయబోతుందన్నది కీలకంగా మారింది. ఫైటర్ జెట్స్ మిస్సైల్స్‌లో వాడే అరుదైనా .. నియోడిమియం-ఐరన్- బోరాన్ పై అమెరికా సహా చాలా దేశాలు చైనాపై ఆధారపడ్డాయి. భద్రతా కారణాల దృష్ట్యా చైనాపై ఆధారపడటం తగ్గించాలని జో బైడెన్ హయాంలోనే అమెరికా నిర్ణయించింది. అమెరికాలోనే ఆ మెటల్ ను ఉత్పత్తి చేయాలని సంకల్పించింది. చాలా సంస్థలు చైనాపై ఆధారపడిన క్రమంలో ఆ వినియోగాన్ని తగ్గించేందుకు దిగుమతిపై టారిఫ్ పెంచాలని అప్పట్లోనే నిర్ణయించారు. చైనాపై ఆధారపడ్డం తగ్గిపోయి.. సొంతంగా ఉత్పత్తి చేసుకునే సామర్థ్యం పెరుగుతుందన్నది అమెరికా ఆలోచనగా కనిపిస్తోంది. సుంకాల సెగతో హీట్ పుట్టిస్తున్న ట్రంప్ నిర్ణయాలు పారిశ్రామిక ప్రగతిని అడ్డుకుంటుందనే చర్చ జరుగుతోంది. టారిఫ్‌ల పెంపుతో చైనా నుంచి దిగుమతి చేసుకునే మెటల్ కాస్ట్ పెరుగుతుందని.. దీంతో వినియోగదారులపై అధిక భారం పడుతుందని ఇప్పటికే కంపెనీలు గగ్గోలు పెడుతున్నాయి. ఇప్పుడు ఏకంగా చైనా ఎగుమతులే నిలిపివేయడంతో అమెరికా ఏం చేయబోతుందన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా కనిపిస్తోంది. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకుంటారా..? ఢీ అంటే ఢీ అంటూ వాణిజ్య యుద్ధాన్ని కంటిన్యూ చేస్తారా చూడాలి..!

## అమరావతికి రూ. 47,000 కోట్లు అవసరం: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ఐఐటీ తిరుపతిలో ఇంక్యుబేషన్ సెంటర్, బుద్ధిస్ట్ సర్క్యూట్, అమరావతిలో జాతీయ మ్యూజియం, విశాఖపట్నంలో వరల్డ్ క్లాస్ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు 4. నాలెడ్జ్ ఎకానమీలో భాగమైన క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టు, స్కిల్ డెవలప్మెంట్, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, 100 శాతం అక్షరాస్యత 5. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, ఇన్‌ల్యాండ్ వాటర్ వేలు, రహదారులు 6. అమరావతి, విశాఖపట్నం, తిరుపతి రీజనల్ గ్రోత్ సెంటర్లు... ఈ ప్రాజెక్టులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి గ్రాంట్లు ఇచ్చేలా సిఫార్సులు చేయాలని ఆర్థిక సంఘాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు.

# వైఎస్ జగన్ హెలికాప్టర్ ఘటన - విచారణకు హాజరైన పైలట్, కోపైలట్

మొదటి పేజి తరువాయి

పోలీసుల భద్రతా వైఫల్యంతోనే జరిగిందని వైఎస్సార్సీపీ నాయకులు ఆరోపించారు. తమ అధినేత హెలికాప్టర్‌లో వెళ్లే పరిస్థితి లేక రోడ్డుమార్గాన వెళ్లారని చెప్పారు. దీంతో హెలిప్యాడ్ వద్ద చోటు చేసుకున్న పరిణామాలపై నిగ్గు తేల్చేందుకు పోలీసులు పైలట్, కో పైలట్లకు కర్ణాటక రాష్ట్రం జక్కూరులోని నిర్వహణ సంస్థకు నోటీసులు అందజేశారు.

### వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డిపై కేసు

16న (బుధవారం) వ్యక్తిగతంగా చెన్నేకొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌కు రావాలని వాటిలో పేర్కొన్నారు. అయితే, జగన్‌ను వదిలేసి తిరిగి వెళ్లిపోయిన హెలికాప్టర్ జక్కూరుకు చేరుకోలేదని సమాచారం. విండ్



షీల్డ్ దెబ్బతిన్నట్లు పైలట్?, కో పైలట్? ఉన్నతాధికారులకు సమాచారమివ్వలేదు. సామాజిక మాధ్యమాల్లో బెదిరింపులు ఎదుర్కొంటున్నట్లు రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్ ఫిర్యాదు చేశారు. జగన్ పర్యటనలో జరిగిన పరిణామాల నేపథ్యంలో వైఎస్సార్సీపీ, శ్రేణులు సోషల్ మీడియా వేదికగా తన వ్యక్తిగత, కుటుంబ జీవితంపై అసభ్య, అభ్యంతరకర వ్యాఖ్యలు, అవాస్తవ ఆరోపణలు చేశారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి సైబర్‌క్రైమ్ విభాగానికి పంపారు.

ఆ హెలికాప్టర్ ఎటు వెళ్లింది? - జగన్ పర్యటనలో కుట్రకోణం

అయితే ఇదంతా వైఎస్సార్సీపీ నాయకులు ముందస్తు ప్రణాళికలో భాగంగానే హెలికాప్టర్ డ్రామా ఆడినట్లు పోలీసు వర్గాలు అనుమానం వ్యక్తం చేశాయి. జగన్ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న సమయంలో అక్కడే ఉన్న కొందరు వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యేలు జగన్ హెలికాప్టర్‌లో కాకుండా రోడ్డుమార్గంలోనే బెంగళూరుకు వెళతారని చర్చించినట్లు పోలీసుల దృష్టికి వచ్చిందంటున్నారు. హెలికాప్టర్‌లో నిజంగానే సాంకేతిక సమస్యలు తలెత్తి ఉంటే ఎలాంటి మరమ్మతులు చేయకుండా బెంగళూరుకు ఎలా వెళ్లిందన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగానే నేడు హెలికాప్టర్ పైలట్, కో పైలట్లను పోలీసులు విచారిస్తున్నారు.

# ఉపాధికి వరం... ఎక్స్‌ఆర్ విప్లవం

వాస్తవ ప్రపంచంలో ఉన్నట్లు అనుభూతి చెందించే సాంకేతికతలు కొత్త పుంతలు తొక్కనున్నాయి. వర్చువల్, ఆగ్మెంటెడ్, మిక్స్‌డ్ రియాలిటీలు ఇప్పటికే సినిమా, గేమింగ్, వినోదం, మార్కెటింగ్, శిక్షణ, విద్య, రిమోట్ వర్కింగ్‌లను విప్లవీకరించాయి. వీఆర్, ఏఆర్, ఎంఆర్‌లుగా ప్రచారంలోకి వచ్చిన ఈ సాంకేతికతలు ఇప్పుడు ఎక్స్‌టెండెడ్ రియాలిటీ(ఎక్స్‌ఆర్) ఛత్రం కిందకు వస్తున్నాయి. దీంతో దృశ్యశ్రవణ సమాచారంతో మరింతగా లీనమయ్యే రోజులు రాబోతున్నాయి. ఒక్కోసారి మనం వినే మాటల్లో, చూసే బొమ్మల్లో లీనమైపోతుంటాం. అంత అద్భుతంగా ఉంటాయవి. శ్రోతలూ ప్రేక్షకులను అలా కట్టిపడేసేలా ఇప్పటికే దృశ్యశ్రవణ మాధ్యమాల్లో వర్చువల్, ఆగ్మెంటెడ్, మిక్స్‌డ్ రియాలిటీలు విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాయి. ఈ మూడింటి మేళవింపుతో ఇప్పుడు సరికొత్త అనుభూతిని అందిస్తోంది ఎక్స్‌టెండెడ్ రియాలిటీ! స్థానికంగా సేకరించిన, ఇతరులతో పంచుకున్న, నెట్‌వర్క్ ద్వారా బదిలీ చేసిన దృశ్యశ్రవణ సమాచారాన్ని మన జ్ఞానేంద్రియాలకు అందించి తన్మయత్వంలో ముంచెత్తడమే ఈ ఎక్స్‌ఆర్ సాధనాల విశిష్టత. ఈ సాంకేతికతను సినీ రంగం ఇప్పటికే సమర్థంగా ఉపయోగించుకుంటోంది. హాలీవుడ్ సినిమా జురాసిక్ వరల్డ్-ఫాలెన్ కింగ్‌డమ్... డైనోసార్లు మన చుట్టూనే ఉన్న కాల్పనిక అనుభవాన్ని కలిగించింది. సూపర్ 30, సంజూ వంటి బాలీవుడ్ సినిమాలు, ఈగ, బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ వంటి తెలుగు సినిమాలు ఎక్స్‌ఆర్ సాంకేతికత సాయంతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నాయి. 2024 కాన్స్ చలనచిత్రోత్సవంలో కొత్తగా ప్రవేశపెట్టిన తాదాత్మ్య(ఇమ్మెర్సివ్) చిత్రాల విభాగంలో ప్రదర్శితమైన ఎనిమిది సినిమాల్లో భారత్ నుంచి 'మాయ-ది బర్త్ ఆఫ్ ఏ సూపర్ హీరో' సినిమా కూడా పోటీపడింది.

### విద్యా బోధనకు ఊతం

ఉన్నత విద్యాసంస్థలు, వృత్తి శిక్షణ సంస్థలు కూడా ఎక్స్‌ఆర్ టెక్నాలజీతో బోధన చేపట్టాయి. ఐఐటీ-మద్రాస్ పరిశోధకులు గ్రామీణ సెకండరీ స్కూళ్లలో ఏఆర్, వీఆర్ ఆధారిత బోధన, అభ్యాస కార్యక్రమాలను రూపొందించారు. సాధారణ సర్జన్లతో పోలిస్తే వర్చువల్ రియాలిటీతో శిక్షణ పొందిన వైద్యులు 40శాతం తక్కువగా పొరపాట్లు చేస్తుంటారని ఎక్సెంచర్ సంస్థ విశ్లేషించింది. దివ్యాంగులకు చదువు చెప్పడానికి, వృత్తి శిక్షణ ఇవ్వడానికి ఏఆర్, వీఆర్‌లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. వర్చువల్ సమావేశాల్లోని భాగస్వాములు ప్రత్యక్షంగా పాల్గొంటున్న అనుభూతిని ఎక్స్‌టెండెడ్ రియాలిటీ కలిగిస్తుంది. వారు ఒకే గదిలో ఉండి ప్రెజెంటేషన్లు ఇస్తున్నట్లు, త్రీడీ



మోడల్స్‌తో తమ ప్రతిపాదనలను వివరిస్తున్నట్లు ఈ సాంకేతికత చిత్రిస్తుంది. ఇటీవలి కాలంలో జాతీయ, అంతర్జాతీయ ఎక్స్‌టెండెడ్ రియాలిటీ మార్కెట్లు వేగంగా విస్తరిస్తున్నాయి. యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్‌టెండెట్ రియాలిటీలను కలిపి ఏవీజీసీ-ఎక్స్‌ఆర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇండియాలోని ఈ మార్కెట్ ఏటా 34శాతం చక్రీయ వృద్ధిరేటుతో 2030కల్లా 2600 కోట్ల డాలర్ల పరిశ్రమగా విస్తరించనుంది. అప్పటికల్లా అంతర్జాతీయ ఎక్స్‌ఆర్ మార్కెట్ విలువ 1.5లక్షల కోట్ల డాలర్లకు చేరుతుందని ప్రపంచ ఆర్థిక వేదిక(డబ్ల్యూఈఎఫ్) అంచనా. 2018లో 170 ఎక్స్‌ఆర్ స్టార్టప్‌లు ఉండగా, 2025లో వాటి సంఖ్య 300కు చేరింది. ఈ రంగంలో ఏఆర్, వీఆర్, ఎంఆర్ అప్లికేషన్లను రూపొందించే సాఫ్ట్‌వేర్ డెవలపర్లకు గిరాకీ ఉంది. ఇంకా ఎక్స్‌ఆర్ హార్డ్‌వేర్ ఇంజినీర్లు, త్రీడీ డిజైనర్లు, కళాకారులు, పరిశోధకులు, కంప్యూటర్ విజన్ ఇంజినీర్లు, ప్రొడక్ట్ మేనేజర్లు, యూఎక్స్ స్పెషలిస్టులు, కంటెంట్ క్రియేటర్లు, శిక్షకులకు డిమాండ్ అధికమవుతోంది.

### అయిదు లక్షల ఉద్యోగాలు

ఏవీజీసీ-ఎక్స్‌ఆర్ సాంకేతికతకు భారత్‌ను ప్రధాన కేంద్రంగా మలచడానికి ముంబయిలో జాతీయ ఉత్కృష్ట కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రివర్గం నిరుడు నవంబరులో నిర్ణయించింది. అది ఐఐటీ, ఐఐఎంల మాదిరిగా ఏవీజీసీ-ఎక్స్‌ఆర్ రంగంలో ప్రతిభావంతులను తయారు చేయడానికి అంకితమవుతుంది. రాబోయే రోజుల్లో ఈ రంగంలో అయిదు లక్షల ఉద్యోగాల సృష్టి జరుగుతుందని అంచనా. ముంబయిలోని జియో వరల్డ్ సెంటర్‌లో మే నెల 1-4తేదీల మధ్య ప్రపంచ దృశ్యశ్రవణ వినోద శిఖరాగ్ర సదస్సు(వేవ్స్) జరగనుంది. అందులో భాగంగా 'క్రియేట్ ఇన్ ఇండియా ఛాలెంజ్(సీఐసీ)' పోటీలో మొదటి సీజన్ కింద నిర్వహించే 32 కార్యక్రమాల్లో ఎక్స్‌ఆర్ సృజనశీలుర హ్యాకథాన్ ఒకటి. ఈ నెలలో ముంబయిలో కేంద్ర సమాచార, ప్రసారశాఖ సహకారంతో వేవ్‌లాప్స్, ఎక్స్‌డీజీ, భారత్ ఎక్స్‌ఆర్ సంస్థలు ఈ హ్యాకథాన్ నిర్వహించాయి. భారత్‌లో 'ఇమ్మెర్సివ్' సాంకేతిక విప్లవం సాధించడమే లక్ష్యంగా ఈ పోటీలు జరుగుతున్నాయి. వేవ్స్ ద్వారా భారతీయ కళాకారులు అంతర్జాతీయ స్థాయి కంటెంట్‌ను సృష్టించాలనీ... ప్రపంచస్థాయి నిపుణులు భారతదేశానికి వచ్చి ఇక్కడివారితో కలిసి ఎక్స్‌ఆర్ సాంకేతికతలను అభివృద్ధి చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపిచ్చారు.

### చిన్న పట్టణాలకూ విస్తరణ

కొద్దిరోజుల క్రితం ముంబయిలో జరిగిన ఎక్స్‌టెండెడ్ రియాలిటీ హ్యాకథాన్‌లో పోటీపడటానికి దేశ నలుమూలల నుంచీ 2200 మంది ముందుకొచ్చారు. వారిలో విద్యార్థులు, వృత్తి నిపుణులు, వ్యవస్థాపకులు ఉన్నారు. ఆరోగ్య సంరక్షణ, ఇమ్మెర్సివ్ పర్యాటకం, ఈ-కామర్స్, విద్య, సమాచార-వినోద మాధ్యమాలు అనే అయిదు విభాగాల్లో వీరు పోటీపడ్డారు. ఈ నెల 9న అయిదు జట్లను విజేతలుగా ప్రకటించారు. వీరితో పాటు 750 మంది ఫైనలిస్టులకు తమ సాంకేతిక ప్రతిభను, వ్యవస్థాపక సామర్థ్యాన్ని చాటుకోవడానికి వసతులు, అవకాశాలు కల్పిస్తారు. వారు చేపట్టే ప్రాజెక్టులు ఆచరణలో ఫలితమివ్వాల్సి ఉంటుంది. భారత్‌లో ఇమ్మెర్సివ్ సాంకేతికతలకు ఊపునివ్వడానికి ఈ హ్యాకథాన్ తోడ్పడనుంది. ఇందులోని ఫైనలిస్టుల్లో 30శాతం మంది రెండో, మూడో అంచె పట్టణాల నుంచి వచ్చినవారే. దీన్నిబట్టి ఎక్స్‌ఆర్ సాంకేతికతలు మహా నగరాలకే పరిమితం కావని అర్థమవుతోంది. ఎక్స్‌టెండెడ్ రియాలిటీ క్రియేటర్ హ్యాకథాన్లు భారత్‌లో ఈ పరిశ్రమ విప్లవీకరణకు తొలిమెట్టు కానున్నాయి.

## 16వ ఆర్థిక సంఘానికి రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై

# ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజంటేషన్

మొదటి పేజి తరువాయి

స్వర్ణాంధ్ర-2047 విజన్‌తో పది సూత్రాల ప్రణాళిక అమలు చేస్తున్నాం. ప్రతి కుటుంబానికి కనీస అవసరాలు తీర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ప్రతి ఒక్క కుటుంబానికి సొంతిళ్లు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, కుళాయి కనెక్షన్, వంటగ్యాస్, సమృద్ధిగా విద్యుత్ సరఫరా, హైస్పీడ్ ఇంటర్నెట్ అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అటు గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు, విద్యుత్ ఆదా చేసే వీధి లైట్లు, పాఠశాలలు, ఆరోగ్యకేంద్రాలు బలోపేతం చేసేలా చర్యలు చేపట్టాం.

వినూత్న కార్యక్రమం పీ4..

జీరో పావర్టీ లక్ష్యంగా సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను అత్యున్నత స్థానంలో ఉన్న 10 శాతం మంది సంపన్నులు ఆదుకునే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. సమాజంలో అసమానతలు తొలిగేలా చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం. జనాభా వృద్ధిపైనా దృష్టి సారించాం.

స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాలు..

ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధించి 2047 కల్లా 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఆంధ్రప్రదేశ్ అవతరించేలా కృషి చేస్తున్నాం. అలాగే తలసరి ఆదాయం 42,000 వేల డాలర్లకు చేరడంతో పాటు ఎగుమతులు 450 బిలియన్ డాలర్లు, సగటు జీవిత కాలం 85 ఏళ్లు, అక్షరాస్యత 100 శాతం సాధించడం, నిరుద్యోగ రేటు 2 శాతానికి మించకుండా అభివృద్ధి చెందేలా చూస్తున్నాం.

రూ.40 లక్షల కోట్ల పెట్టుబడులు అవసరం..

ప్రస్తుతం జీఎస్డీపీ రూ. 18.25 లక్షల కోట్లు ఉండగా... 2028-29 నాటికి రూ. 29.29 లక్షల కోట్లకు చేరుకోవాలనేది లక్ష్యం. ఇది సాకారం కావాలంటే 2029 కల్లా రూ.40 లక్షల కోట్ల పెట్టుబడులు రావాల్సి ఉంది.

2014-15 నాటికి వివిధ రంగాల వాటా..

2014లో రాష్ట్ర విభజనతో ఆదాయ వనరులు అన్నీ తెలంగాణకు వెళ్లాయి. కేవలం ప్రాథమికరంగంపైన మాత్రమే ఆంధ్రప్రదేశ్ ఎక్కువ ఆధారపడాల్సి వచ్చింది. 2014లో ఏపీకి 31 శాతం ఆదాయం ప్రధానంగా వ్యవసాయ రంగం నుంచి వస్తే, తెలగాణ రాష్ట్రానికి 16 శాతం మాత్రమే ఆదాయం వచ్చింది. అలాగే పరిశ్రమల రంగం నుంచి ఏపీకి 25 శాతం, తెలంగాణకు 22 శాతం, సేవల రంగం నుంచి ఏపీకి 44 శాతం, తెలంగాణ 61 శాతం వాటా ఉంది.

2023-24 నాటికి వివిధ రంగాల వాటా..

2023-24 నాటికి ఏపీ ఆదాయంలో వ్యవసాయరంగం వాటా 34 శాతం ఉంటే, భారతదేశానికి 20 శాతం, తెలంగాణకు 15 శాతం ఉంది. ఏపీలో పరిశ్రమల రంగం వాటా 24 శాతం ఉంటే, భారతదేశంలో 26 శాతం, తెలంగాణలో 18 శాతం ఉంది. ఏపీలో సేవలరంగం వాటా 42 శాతం ఉంటే, భారతదేశంలో 54 శాతం, తెలంగాణలో 67 శాతం ఉంది.

ప్రధాన ఆదాయ వనరు లేదు..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి హైదరాబాద్ ప్రధాన ఆదాయ వనరుగా ఉండేది. రాష్ట్ర విభజనతో హైదరాబాద్ ఆదాయం ఏపీ కోల్పోయింది. దీంతో తెలంగాణకు ఆదాయంలో 75 శాతం హైదరాబాద్ నుంచే వస్తోంది. ఇది తెలంగాణ వృద్ధికి, తలసరి





ఆదాయం పెరుగుదలకు, ఏపీ వెనకబాటు తనానికి కారణమైంది.

జీఎస్డీపీలో రాష్ట్ర సొంత ఆదాయం తక్కువ..

దేశంలోని ముఖ్యమైన రాష్ట్రాలతో పోల్చుకుంటే జీఎస్డీపీలో రాష్ట్ర సొంత ఆదాయ వనరుల శాతం ఏపీలో తక్కువగా ఉంది. ఏపీలో 6.48 శాతం ఉంటే, తెలంగాణలో 9.51 శాతం, కేరళలో 8.49 శాతం, మహారాష్ట్రలో 7.93 శాతంగా ఉంది.

### విభజనతో నష్టం-పంపకాలు పెండింగ్..

విభజనతో జాతీయ సంస్థలు, విద్య-వైద్య సంస్థలు, భారత ప్రభుత్వ సంస్థలు ఏపీకి లేకుండా పోయాయి. విభజన చట్టం షెడ్యూల్ 9 ప్రకారం 91 ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లకు సంబంధించి రూ.1.63 లక్షల కోట్లు, అలాగే షెడ్యూల్ 10 కింద ఉన్న 142 సంస్థలకు చెందిన రూ.39,191 ఆస్తుల పంపకం అంశం రెండు రాష్ట్రాల మధ్య విభజన జరిగి పదేళ్లవుతున్నా ఇంకా పెండింగ్‌లోనే ఉంది.

తలసరి ఆదాయంలోనూ తలకిందులు..

రాష్ట్రం విడిపోయే నాటికి 2014-15లో ఏపీ తలసరి ఆదాయం రూ. 93,903 ఉంటే, తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104గా ఉండేది. మొదటి ఐదేళ్ల మా పాలనలో ఏపీలో తలసరి ఆదాయం 13.21 శాతం పెరిగి 2019కి రూ. 1,54,031కు చేరుకుంది. అదే కాలానికి తెలంగాణలో 13.37 శాతం పెరిగి రూ. 2,09,848 అయింది. 2019-24 మధ్య ఏపీలో తలసరి ఆదాయ వృద్ధి 9.18 శాతానికి పడిపోయింది. తెలంగాణలో మాత్రం 11.45 శాతం నమోదైంది. దీంతో 2023-24లో ఏపీ తలసరి ఆదాయం రూ. 2,37,951, తెలంగాణ తలసరి ఆదాయం రూ. 3,56,56 నమోదైంది. ఇలా రాష్ట్ర విభజన, గత ప్రభుత్వ విధ్వంసం కారణంగా తలసరి ఆదాయంలో తెలంగాణకు, ఏపీకి వ్యత్యాసం భారీగా పెరిగిపోయింది. దక్షిణ భారత రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయమే అత్యంత తక్కువ.

### 2019-24లో గాడితప్పిన వ్యవస్థ..

గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడం, ఆదాయ వృద్ధిపై దృష్టి పెట్టకపోవడం రాష్ట్రానికి భారీగా నష్టం కలిగించింది. రెవెన్యూ వ్యయంపై ఎలాంటి నియంత్రణ లేదు. 2024లో అధికారం చేపట్టేనాటికి మొత్తం రుణాలు రూ.9.74 లక్షల కోట్లకు ఉంది. దీనికి తోడు గత ప్రభుత్వం చెల్లించకుండా వదిలేసిన బకాయిలు రూ.1.35 లక్షల కోట్లు ఉన్నాయి. మూలధన వ్యయం కూడా 2014-19లో 2.01 శాతం నుంచి 2019-24కి 1.38 శాతానికి తగ్గింది.

ఈ 9 నెలల్లో గాడిలో పెట్టాం..

2024లో అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం మిగిల్చిన రూ. 24,811 కోట్ల బకాయిలు చెల్లించాల్సి వచ్చింది. కేంద్ర ప్రాయోజిక పథకాలకు సంబంధించిన బకాయిలు రూ. 13,085 కోట్లు తీర్చాం. మూలధన వ్యయానికి సంబంధించి రూ. 13,314 కోట్లు చెల్లించాం. స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు రూ. 3,339 కోట్లు ఖర్చు చేశాం. అమరావతి, పోలవరం, ఇండస్ట్రియల్ హబ్, పోర్టుల నిర్మాణం కోసం నిధులు భారీగా ఖర్చు పెడుతున్నాం.

### 19 కొత్త పాలసీలు తీసుకువచ్చాం..

రాష్ట్రాభివృద్ధి కోసం కొత్తగా 19 పాలసీలు ప్రవేశపెట్టాం. ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎంఎస్ఎంఈ, మేరిటైమ్, క్లీన్ ఎనర్జీ, టూరిజం, ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీల ద్వారా పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నాం.

### స్వర్ణాంధ్ర సాకారానికి వృద్ధి రేటే ఆధారం..

స్వర్ణాంధ్ర విజన్ -2047 సాకారం కావాలంటే వృద్ధి రేటు 15 శాతం ఉంటేనే సాధ్యమవుతుంది. 15 శాతం తగ్గకుండా వృద్ధి నమోదు చేయగలిగితే జీఎస్డీపీ రూ. 347 లక్షల కోట్లకు చేరుతుంది. తలసరి ఆదాయం రూ. 58,14,916కు పెరుగుతుంది. అదే 12.50 శాతం వృద్ధి నమోదైతే జీఎస్డీపీ రూ. 214 లక్షల కోట్లు, తలసరి ఆదాయం రూ. 35,85,473 అవుతుంది.

### గ్రామీణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు..

రాష్ట్రాల్లో గ్రామీణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు కేటాయించేటప్పుడు 70 శాతం వెయిటేజీ జనాభాకు, 20 శాతం వెయిటేజీ వ్యవసాయం, అనుబంధ రంగాలకు 10 శాతం వెయిటేజీ ప్రాంతానికి ఇవ్వాలని ప్రతిపాదన. గ్రామ పంచాయతీలు, మండల ప్రజా పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు రూ.69,897 కోట్ల నిధులు అవసరం కాగా, రూ.7,381 కోట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మరో రూ.62,516 కోట్ల నిధులు కావాల్సి ఉంది.

### పట్టణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు..

పట్టణ, స్థానిక సంస్థల్లో తాగునీటి సరఫరా, పారిశుధ్యం, రహదారుల నిర్మాణం, అర్బన్ ట్రాన్స్‌పోర్ట్, వీధి లైట్లు, మురుగునీటి పారుదల వ్యవస్థల కోసం రూ. 19,871 కోట్ల గ్రాంట్లు అవసరం అవుతుంది. అలాగే 2026-2031 మధ్య కాలానికి ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు రూ. 16,181 కోట్లు కావాల్సి ఉంది.

### ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ..

క్లీన్ ఎనర్జీకి రాష్ట్రంలో అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తీర్చిదిద్దాలని అనుకుంటున్నాం. 2030 నాటికి 160 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం. దీనికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు అవసరం ఉంది. 7.5 లక్షల ఉద్యోగాల కల్పన జరుగుతుందని సీఎం చంద్రబాబు 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్, సభ్యులకు వివరించారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న

జాబ్ మేళా పై రూపొందించిన పోస్టర్ ను శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గోండు శంకర్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ మరియు ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కలెక్టర్ శ్రీమతి సురేఖ గారితో తో కలిసి బుధవారం జిల్లా పార్టీ కార్యాలయం లో ఆవిష్కరించారు.




శ్రీకాకుళం : ఈ సందర్భంగా గోండు శంకర్ గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళా కి , డిప్లొమా, బి . ఫార్మసీ చదువుకొని వయస్సు 18 నిండి 30 స%శీ%వత్సరములు మధ్య ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ మరియు యువకులకు అర్హులు అని తెలిపారు. తేదీ: 27-04-2025 వ తేదీన అనగా ఆదివారం ఉదయం 9 గంటల నుండి " ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల, శ్రీకాకుళం " నందు మెగా జాబ్ మేళ నిర్వహించడం జరుగుతుందని ఈ యొక్క మెగా జాబ్ మేళకు సుమారు 20 కంపెనీ ప్రతినిధులు హాజరయ్యి 972 పోస్టులు కి గాను అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీలో ఎంపిక చేసుకోవడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది. కావున ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ మరియు యువకులకు తమ వివరములను వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్ తో పాటుగా రెస్యూమే, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్,1 పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9 గంటలకు జాబ్ మేళా జరుగు ప్రదేశంలో హాజరు కావలసినదిగా ఏ.పి.ఎస్.ఎస్.డి.సి జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఉరిటి.సాయికుమార్ గారు కోరడమైనది. మరిన్ని వివరములకు 9550967353, 9704960160, 7095731303 నందు సంప్రదించ వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యు.సాయికుమార్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ సురేఖ గారు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌కు వినతుల వెల్లువ

- పెద్దఎత్తున తరలివచ్చిన నియోజకవర్గ అర్జీదారులు
- ఓపికగా ప్రజాసమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గొండు శంకర్
- సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించడం పై దృష్టి



శ్రీకాకుళం : శ్రీకాకుళం నియోజకవర్గ ప్రజల కోసం ఎమ్మెల్యే గొండు శంకర్ నిర్వహిస్తున్న "ప్రజాదర్బార్" కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. నియోజకవర్గం నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు 80 అడుగుల రోడ్డులోని టీడీపీ కార్యాలయానికి చేరుకుని యువనేతకు తమ సమస్యలు బుధవారం విన్నవించు కుంటున్నారు. ఉదయం 7 గంటల సమయానికి దాదాపు వంద మంది వినతి పత్రాలతో ఇంటి వద్ద నుండి బారులు తీరుతున్నారు. నియోజకవర్గ ప్రజలను తమ కుటుంబ సభ్యులు గా భావించే ఎమ్మెల్యే శంకర్ ప్రతి ఒక్కరి సమస్యను చిత్తశుద్ధితో వింటూ నేనున్నానని భరోసా ఇస్తున్నారు. నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజలు తమ సమస్యల పై యువనేతను కలిసి తాము ఎదుర్కొంటున్న కష్టాలు తీర్చాలని విజ్ఞప్తి చేశారు. అంగన్ వాడీలు, ఉపాధ్యాయులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను యువనేత దృష్టికి తీసుకువచ్చారు. జీతాలు పెంచాలని అంగన్వాడీ టీచర్లు, ఉపాధి, ఉద్యోగాలు కల్పించాలని నిరుద్యోగుల నుంచి వినతులు అందాయి. విద్య, వైద్య ఖర్చులకు సాయం అందించాలని పలువురు కోరారు. వైసీపీ నేతలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని తమ భూములను బలవంతంగా లాక్కున్నారని, తమకు న్యాయం చేయాలని యువనేతకు పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. అందరి సమస్యలను ఓపిగ్గా విన్న ఎమ్మెల్యే సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపుతామని భరోసా ఇవ్వడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## మాదకద్రవ్యాల నిర్మూలన పై జిల్లా పోలీసులు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు....

నంద్యాల జిల్లా : మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజలను భాగస్వామ్యులను చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రత్యేకంగా కోడ్ ల ఏర్పాటు... నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణ కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రత్యేకంగా రూపొందించిన కోడ్ లపై ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో పోలీస్ అధికారులు వారి సిబ్బందితో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాదకద్రవ్యాలుసమూలంగా నిర్మూలన చేయడానికి పోలీసుల ఆధ్వర్యంలో ఇప్పటికే ఈగల్ టీం లను ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఇందులో ప్రజలను కూడా భాగస్వామ్యం చేయడం కొరకు రాష్ట్రంలోని ప్రతి పోలీస్ స్టేషన్ కు సంబంధించి ఒక కోడ్ ను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో మాదకద్రవ్యాలైన డ్రగ్స్ ,గంజాయి మొదలగు వాటిని అక్రమంగా పండిస్తున్న ,విక్రయిస్తున్న మరియు వినియోగిస్తూ దుర్వినియోగానికి పాల్పడుతున్న వాటి సమాచారం ప్రజల నుండి ప్రభుత్వం వారు తెలుసుకుంటాకు కోడ్ లను ఉపయోగించడం జరుగుతుంది. ఈ క్యూఆర్ కోడ్ లను స్టేషన్లలో మరియు ముఖ్యమైన కూడళ్లలో అతికించడం జరుగుతుంది. ప్రజలు ఆ క్యూఆర్ కోడ్ లను స్కాన్ చేసిన తర్వాత ఆయా ప్రాంతాలలో మాదకద్రవ్యాల గురించిన సమాచారం తెలుసుకునుటకు కొన్ని ఆబ్జెక్ట్ లతో కూడిన కొన్ని ప్రశ్నలు రావడం జరుగుతుంది. ప్రజలు తమ అభిప్రాయాలను అందులో తెలియజేయాలని పోలీస్ వారు అవగాహన కల్పించడం జరుగుతుందిఅన్నారు





## సోషల్ మీడియాలో నకిలీ అకౌంట్ లపై అప్రమత్తంగా ఉండాలి

- : సోషల్ మీడియాలో జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారుల పేర్ల మీద నకిలీ అకౌంట్ లు సృష్టి
- : నకిలీ అకౌంట్లు, ఫోన్ల ద్వారా డబ్బులు వసూలుకు పాల్పడుతున్న గుర్తు తెలియని వ్యక్తులు
- : నిర్ధారించుకోకుండా ఎలాంటి డబ్బు పంపరాదు
- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం: సోషల్ మీడియాలో జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారుల పేర్ల మీద నకిలీ అకౌంట్ లు సృష్టించి.. నకిలీ అకౌంట్లు, ఫోన్ల ద్వారా డబ్బులు వసూలుకు గుర్తు తెలియని వ్యక్తులు పాల్పడుతున్నారని, నకిలీ అకౌంట్ లపై సహ ఉద్యోగులు, ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సూచించారు. సహ ఉద్యోగులైనా, తెలిసినవారైనా నిర్ధారించుకోకుండా ఎలాంటి డబ్బులు పంపరాదన్నారు. సోషల్ మీడియాలో జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారుల పేర్ల మీద నకిలీ అకౌంట్ లు సృష్టించి డబ్బులు అడుగుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, జిల్లాలో ఒక మున్సిపల్ కమిషనర్, ఒక తహసిల్దార్, ఇతర ఉన్నతాధికారుల నకిలీ అకౌంట్ లను సోషల్ మీడియాలో సృష్టించి డబ్బులు కావాలని అడగడం జరిగిందన్నారు. ఈ విషయమై ప్రతి ఒక్కరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. పూర్తిగా నిర్ధారించుకున్న తర్వాతనే డబ్బులు పంపాలని సూచించారు. తెలిసినవారైనా, సహ ఉద్యోగులైన మెసేజ్ లు వచ్చిన వెంటనే డబ్బులు పంపరాదని, వారితో ఫోన్లో మాట్లాడి నిర్ధారించుకోవాలని, నకిలీ అకౌంట్ల విషయమై తమ పొరుగు వారికి కూడా తెలియజేయాలన్నారు. ఎవరికైనా సోషల్ మీడియాలో నకిలీ అకౌంట్ల నుంచి మెసేజ్ లు వచ్చిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. పలు సంఘటనలు జరుగుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు.

## గుడిపల్లి సజ్జగుంట రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉషాశ్రీ చరణ్



సోమందేపల్లి మండలం,: గుడిపల్లి గ్రామం. సోమందేపల్లి మండలంలోని గుడిపల్లి పంచాయతీ గుడిపల్లి గ్రామం నందు వెలసిన శ్రీశ్రీ శ్రీ సజ్జాగుంట రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రివర్యులు, వైసిపి జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి %ఖ.ఎ%. ఉషశ్రీ చరణ్ గారు, మరియు ఈ ప్రత్యేక పూజ కార్యక్రమంలో సోమందేపల్లి మండల ప్రజా ప్రతినిధులు, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గుడిపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## డోన్ హెడ్ పోస్ట్ మాస్టర్ పద్మావతమ్మకు పోస్టల్ రాష్ట్రస్థాయి పురస్కారం



నంద్యాల జిల్లా డోన్ రాష్ట్ర పోస్టల్ ఉద్యోగ సంఘాలరాష్ట్ర ఉపాధ్యక్షులుఅలా లక్ష్మీకాంతారెడ్డిఆధ్వర్యంలో ఇన్చార్జి పోస్టుమాస్టర్ నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో డోన్ హెడ్ పోస్ట్ ఆఫీస్ నందు రాష్ట్ర ఉద్యోగ సంఘాల మాజీ ఉపాధ్యక్షులు ఆలా లక్ష్మీకాంతరెడ్డి ఆధ్వర్యంలో కర్నూల్ రివిజన్ నుండి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉద్యోగ పురస్కారం తిరుపతిలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి పురస్కారాల కార్యక్రమంలో డోన్ నుండి పోస్ట్మాస్టర్ పద్మావతమ్మ అవార్డు పురస్కారమును అందుకున్న సందర్భంగా డోన్ పోస్ట్ ఆఫీస్ నందు ఇన్చార్జి పోస్టుమాస్టర్ నాగరాజు అధ్యక్షతన మెమొంటో సన్మానంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ ఉమ్మడి జిల్లాల ఉద్యోగ సంఘాల మాజీ అధ్యక్షులు కాంత రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు పోస్టల్ ఉద్యోగులు రాజేష్ నాయక్, రామ శివయ్య, మహేష్, వెంకటేష్, ఏబీపీఎం లక్ష్మి, బిపిఎం సంఘాల నాయకులు చంద్రకాంత్, పోస్ట్ మాన్ వేణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈస్టర్ పండుగ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణి



నంద్యాల జిల్లా డోన్: రాబోయే ఈస్టర్ పండుగ కానుక గుడ్ ఫ్రైడే తర్వాత ఆదివారం 20వ తారీకు క్రైస్తవ లోకమంతా ఈస్టర్ పండుగ జరుపుకుంటారు ఈ పండుగ శుభ సందర్భంగా పేదలకు నూతన వస్త్రంలో ఇవ్వాలని తలపెట్టిన ఈ కార్యక్రమానికి డోన్ చర్చి సభ్యుడు ఆశీర్వాదం పౌడర్ ఫ్యాక్టరీ ప్రోపరేటర్ ఆర్థిక సహాయంతో తెల్లవారకముందే మన వీధిలో రోడ్లు కాలువలు శుభ్రం చేసే మున్సిపల్ వర్కర్స్ నూతన వస్తువులు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉంది పండుగలు అంటే మన సంతోషం కాకుండా మన చుట్టూ ఉన్న వారిని జ్ఞాపకం చేసుకొని వారికి సహాయం చేయడమే నిజమైన పండుగ చీరలు తీసుకున్న తల్లులు దాత ఆశీర్వాదం కుటుంబం చల్లగా ఉండాలని దీవించిందిలిజానప్రభాకర్‌లి ప్రార్థన సమయం మినిస్ట్రీ డోన్

## ఎస్సీల స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోండి.. మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్.

ధర్మవరం : శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో ఎస్సీల స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలకు దరఖాస్తు



చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఏప్రిల్ 16వ తేదీ నుంచి మే 10వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించబడునని వారు తెలిపారు. ఏపీ ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ దరఖాస్తు చేసుకోవడానికి మీకు దగ్గరలో ఉన్న గ్రామ/ వార్డు సచివాలయం నందు లేదా మీ సేవా సెంటర్ నందు లేదా ఏపీ ఓబి ఎంఎంఎస్ అనే వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకొనుటకు లబ్ధిదారుడు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారై ఉండాలి అని కుల ధ్రువీకరణ పత్రం కచ్చితంగా ఉండాలని తెలిపారు. లబ్ధిదారుడు ధర్మవరం నివాసం అయి ఉండాలని వయస్సు 21 సంవత్సరాలు పైబడి 50 సంవత్సరాల లోపు ఉండాలని తెలిపారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం ఉండాలన్నారు. అదేవిధంగా మొబైల్ నెంబరుకు ఆధార్ కార్డు లింక్ అయి ఉండాలని తెలిపారు. జనరిక్ మెడికల్ షాపుకు సంబంధించి బి.ఫార్మసీ, లేదా డీఫార్మసీ లేదా ఏం ఫార్మసీ సర్టిఫికెట్లను జతపరచాలని తెలిపారు. అదేవిధంగా గతంలో ఏదైనా శిక్షణ పొంది ఉంటే ఆ సర్టిఫికెట్ కూడా జతపరచాలని తెలిపారు. వాహన రంగ వ్యాపారానికి డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఈనెల 20వ తేదీన ఉచిత జనరల్ సర్జరీ వైద్య శిబిరం.. స్పందన హాస్పిటల్ అధినేతలు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా.



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని పుట్టపర్తి రోడ్డు, సాయి నగర్, సాయిబాబా గుడి వద్ద గల స్పందన హాస్పిటల్ లో ఈనెల 20వ తేదీ ఆదివారం ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత జనరల్ సర్జరీ వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ అధినేతలు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరంలో హెర్నియా, హైడ్రోసిల్, థైరాయిడ్, రొమ్ములో గడ్డలు, అల్సర్, ఫిస్టులా, పైల్స్ ,అపెండిక్స్, గాల్ బ్లాడర్లో రాళ్లు, శరీరంపై గడ్డలు మొదలైన వాటిని పరీక్షించి చికిత్సలు అందించగలమని తెలిపారు. అత్యంత నైపుణ్యంతో లాప్రోస్ పిక్ సర్జరీ కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఉచిత వైద్య పతకాలకు ఇన్సూరెన్స్ కలవారికి ఉచితముగాను ఏ పథకము వర్తించని పేదలకు తగ్గింపు ఫీజుతోనూ ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు. కావున ఈ అవకాశమును ప్రతి ఒక్కరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 8500858888, కూగాని 944011944 4 కు సంప్రదించారని తెలిపారు.

## ధర్మవరం గ్రామీణ ఎస్సీ లకు ఆర్థిక స్వావలంబన కోసం ప్రత్యేక రుణాలు - వెంటనే దరఖాస్తు చేసుకోండి.. ఎంపీడీవో సాయి మనోహర్.



ధర్మవరం శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం మండల పరిధిలోని గ్రామీణ ఎస్సీ కులములకు ఆర్థిక స్వవలంబన కోసం ప్రత్యేక రుణాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం గ్రామీణ ప్రాంతంలోని షెడ్యూల్డ్ కులాల ఆర్థిక స్వావలంబనను పెంపొందించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. "స్వర్ణ ఆంధ్ర ఏ 2047" లక్ష్యంలో భాగంగా 2047 నాటికి %వి%2.4 ట్రిలియన్ రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి సాధించేందుకు, ధర్మవరం గ్రామీణ ప్రాంతంలోని ఎస్సీ వర్గాల జీవనోపాధిని మెరుగుపరచడం, ఆదాయ వనరులను పెంచడం ద్వారా వారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి ఈ కార్యక్రమం రూపొందించబడింది అని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 32 విభిన్న పథకాలలో రుణాలు అందించబడుతున్నాయి అని, చిన్న వ్యాపారాలు, వ్యవసాయం, విద్య, నైపుణ్యాభివృద్ధి రవాణా వంటి రంగాలలో ఎస్సీ లబ్ధిదారులకు ఎంతో ఉపయోగపడతాయని, ఈ రుణాలు తక్కువ వడ్డీ రేట్లకు మరియు సరళమైన తిరిగి చెల్లింపు నిబంధనలతో అందుబాటులో ఉంటాయి అని తెలిపారు.లబ్ధిదారుడు షెడ్యూల్డ్ కులాల వర్గానికి చెందిన వారై ఉండాలి అని, లబ్ధిదారుని వద్ద కుల ధృవీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలి అని తెలిపారు. లబ్ధిదారుని వయస్సు 21 నుండి 50 సంవత్సరాల మధ్య ఉండాలి అని, లబ్ధిదారుడు దారిద్ర్య రేఖకు దిగువన (బిపిఎల్) వర్గానికి చెందిన వారై ఉండాలి అని తెలిపారు.స్వయం ఉపాధి పథకాలలోని రవాణా రంగం కోసం లబ్ధిదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి అని, జెనరిక్ ఫార్మసీ పథకాల కోసం లబ్ధిదారుడు డి ఫార్మసీ లేదా బీఫార్మసీ లేదా ఏం ఫార్మసీ కలిగి ఉండాలని తెలిపారు. మే నెల పదో తేదీ వరకు గడువు ఉందని, దరఖాస్తు ప్రక్రియ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని లేదా సమీపంలోని సచివాలయం లేదా మీ సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.ధర్మవరం గ్రామీణ ప్రాంతంలో ఈ పథకం కింద ఎస్సీ వర్గానికి 9 రుణాలు మంజూరు చేయబడుతాయి అన్నారు. కావున అర్హులైన వారందరూ కూడా తమ జీవన నాణ్యతను రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడేలా సహకార అందించాలని తెలిపారు.

## మన మిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ నెంబరు 9552300009

ప్రతి పౌరుడు చరవాణిలో మన మిత్ర పేరిట వాట్సాప్ గవర్నెన్స్ నెంబరు సేవ్ చేసుకోండి

ఇంటింటికి వెళ్లి వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజల్లో విస్తృత అవగాహన

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



నంద్యాల : మనమిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం అధికారిక వాట్సాప్ నంబర్ 95523 00009 ప్రభుత్వం కేటాయించడం జరిగిందన్నారు. పౌరసేవలు అందివ్వడంతో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు, వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వీలుగా వాట్సప్ గవర్నెన్స్ ను ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 254కి పైగా సేవలు అందిస్తుందన్నారు. జూన్ నెలకు 500కు పైగా సేవలందించాలనే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. తదుపరి దశలో వెయ్యికి పైగా సేవలందించాలన్నది ప్రభుత్వం లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా వాట్సాప్ గవర్నెన్స్ ను ఐటీ, రియల్ టైం గవర్నెన్స్ శాఖ అందుబాటులోకి తెచ్చిందని కలెక్టర్ తెలిపారు.




పౌరులందరూ తమ మొబైల్ ఫోన్లో మనమిత్ర పేరిట 95523 00009 అనే నంబర్ను సేవ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. చదువురాని వారు కూడా కేవలం వాయిస్ మెసేజ్ ద్వారా కూడా పనిచేసేలా చాట్ బాట్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ వాట్సాప్ గవర్నెన్స్ వినియోగించుకునేలా సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. పరీక్షల హాల్ టికెట్లు కూడా విద్యార్థులు వాట్సాప్ ద్వారా పొందవచ్చన్నారు. ప్రస్తుతం తెలుగు, ఆంగ్ల భాషల్లో సేవలందిస్తున్నామన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజల్లో విస్తృత అవగాహన తీసుకొచ్చేందుకు ఇంటింటికి కరపత్రాలను కూడ పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పౌరులు ఇంటి నుంచి బయటకు రావాల్సిన అవసరం లేకుండా ఒకే వాట్సప్ మెసేజ్ తో పౌర సేవలను అందుబాటులోకి తీసుకొని రావడమే మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, ఆదాయ, నో ఎర్నింగ్,, ఇలా వివిధ శాఖలకు సంబంధించిన అనేక సర్టిఫికెట్లు వాట్సప్ ద్వారా పొందవచ్చని తెలిపారు. అలాగే విద్యుత్తు బిల్లులు. ఆస్తి పన్నుల వంటివి ఈ అధికారిక వాట్సప్ ద్వారా చెల్లించవచ్చన్నారు. ట్రేడ్ లైసెన్సులు, రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డులు, వివిధ సర్టిఫికెట్లు పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ టికెట్ బుకింగ్, క్యాన్సిలేషన్, జర్నీ రిమైండర్, ట్రాకింగ్ సర్వీసు, రిఫండ్, పీడ్బ్యాక్ తదితర సేవలు వాట్సప్ ద్వారా పొందవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉచిత రక్త గ్రూపు నిర్ధారణ,రక్తపోటు పరీక్షల శిబిరం. క్యాంపు నిర్వహకులు బీరే శ్రీరాములు.



ధర్మవరం: శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణం లో శ్రీ చౌడేశ్వరి సేవా సమితి , జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్ యూనిట్) సంయుక్తంగా "రక్త గ్రూప్ నిర్ధారణ, రక్తపోటు పరీక్షల శిబిరం" ను నిర్వాహకులు బీరే శ్రీరాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరం ను క్యాంపు నిర్వాహకులు బీరే శ్రీరాములు, ప్రణాలిక రూపకర్త సత్య నిర్ధరన్, కె.హెచ్. గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి డా. బి.గోపాల్ నాయక్, మీ ఫౌండేషన్ శ్రీ కేత లోకేష్, అవతర్ మెహెర్ బాబా వృద్ధుల విద్యా శిబిరం సభ్యులు పి. సుజాత, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ ఎస్.అశోక్ రెడ్డి, ఆరోగ్య కార్య కర్త . బి. అరుణ లు శిబిరంలో తమ సహాయ సహకారాలను అందించారు. ఈకార్యక్రమంలో 120 మంది సభ్యుల రక్త గ్రూపు నిర్ధరణ చేయించుకోవడం జరిగింది.కార్యక్రమంలో డా. బి. గోపాల్ నాయక్ మాట్లాతు ధర్మవరం పట్టణంలోని ఎన్జీవోల సహకారం తీసుకొని వేసవి సెలవుల అనంతరం ధర్మవరంలో ప్రతి వార్డునందు ఏర్పాటు చేసే ప్రతి కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ యూనిట్ వాలంటీర్లు పాల్గొంటారని తెలియజేసారు. అనంతరం సన్మాన కార్యకమం లో యస్. అశోక్ రెడ్డి ,బి. అరుణ గత 15 సంవత్సరాలనుండి వైద్య శిబిరాలలో విశేషమైన సేవలు అందించిన వారిని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,ఆదర్య సేవా సంఘం చెన్నప్రకాశ్ సన్మానించారు.

## మహిళల అనారోగ్యానికి పరిష్కారం



పామిడి : మండల కేంద్రమైన పామిడి ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన గైనకాలజిస్ట్ వైద్య అధికారిగా ఫాతిమా బాధ్యతలు చేపట్టారు. ఎన్నోఏళ్లుగా మహిళలు అనారోగ్య స్థితిగతులను విన్నవించుకోవడానికి మహిళా గైనకాలజిస్ట్ వైద్యాధికారి లేక ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు. వాటి పరిష్కార కోసం జిల్లా కేంద్రమునకు పరుగులు తీసేవారు ఇప్పుడు అటువంటి పరిస్థితి తలెత్తకుండా ఉండడానికి జిల్లా అధికారులు స్పందించి మహిళా గైనకాలజిస్ట్ అధికారి ఫాతిమాను నియమించారు. బుధవారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గైనకాలజిస్ట్ ఫాతిమా మాట్లాడుతూ మహిళలు ఆరోగ్య సమస్యలు ఏమున్నా పరిష్కరిస్తామన్నారు. మండల ప్రజానికం ఖాళీగా ఉన్న మహిళ గైనకాలజిస్ట్ పోస్టును నియమించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్డెంట్ శివ కార్తిక రెడ్డి ,కమలాధర్ , హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు చిలకల రాజగోపాల్, పూజారి లక్ష్మీదేవి, హెడ్ నర్స్ శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హెరాల్డ్ కేసును కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పూర్తిగా రాజకీయ పరమైన లక్ష్యాలతో వాడుకుంటోంది.

సిబిఐ ఈడి ఐటీ ఈసి ఐబి ఎన్ సి బి సెబి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతిలో కీలుబొమ్మగా మారాయి : లక్ష్మీ నరసింహ యాదవ్



నంద్యాల జిల్లా : యంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నేషనల్ హెరాల్డ్ అని దినపత్రిక స్వాతంత్రం కోసం ప్రజలను ఉత్తేజపరచడం కోసం ఏర్పాటు చేసిన ఒక దినపత్రిక రాహుల్ గాంధీకి దేశంలో పెరుగుతున్న ఇమేజ్ ని తట్టుకోలేకనే ఈ అక్రమ కేసులు కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డీసీసీ అధ్యక్షులు మరియు ఏఐసిసి మెంబర్ జై లక్ష్మీ నరసింహ యాదవ్ బుధవారం నంద్యాల చెక్పోస్ట్ సమీపంలో దామోదరం సంజీవయ్య భవనంలో విలేకరుల సమావేశంలో లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఈ కేసు చట్టపరంగా ఎలాంటి బలమైన ఆధారాలు లేకుండా, కేవలం ప్రతిపక్ష నాయకులను ప్రజల ముందున డిఫేమ్ చేయాలనే ఉద్దేశంతోనే ముందుకు తెచ్చిన కుట్ర కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖులు శ్రీమతి సోనియా గాంధీ , శ్రీ రాహుల్ గాంధీ పై ఈ కేసును పెట్టడం, భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై బీజేపీ చేస్తున్న దాడిలో భాగం. ఇది కాంగ్రెస్ పార్టీ, ప్రజల మద్దతు పొందుతున్న నాయకులను అణిచివేసే అప్రజాస్వామిక చర్య. ప్రశ్నించే గొంతులను నొక్కాలని కుట్ర చేస్తుందని బిజెపి చేస్తున్న నీచ రాజకీయాలకు ప్రతికార చర్యలకు ఇది నిదర్శనం మీ వేధింపులకు మౌనంగా ఉంటూ మీ దృశ్యాలను చూస్తూ ఊరుకునేది కాదని కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ మీద మీరు చార్జి వేయడం కాదు బిజెపి మీద ప్రజలే చార్జి సీటు వేసే సమయం దగ్గరలో ఉందని అన్నారు ప్రస్తుతం దేశంలో పెరిగిన ధరలు, నిరుద్యోగం, రైతుల సమస్యలు, మహిళలపై నేరాలు వంటి అసలు సమస్యలపై దృష్టి మళ్లించేందుకు బీజేపీ ప్రభుత్వం ఇలా నిర్దాక్షిణ్యంగా దుర్వినియోగం చేస్తోంది. కేంద్ర శక్తులను, సంస్థలను సొంత ప్రయోజనాల కోసం ఉపయోగించడం, స్వతంత్ర వ్యవస్థల మీద ఒత్తిడి తేవడం బీజేపీ పాలనలో సాధారణమైపోయింది. ఇది కేవలం కాంగ్రెస్ మీదే కాకుండా %-% ప్రజాస్వామ్యం మీద జరుగుతున్న దాడి. ఈ దేశ ప్రజలు ఇదెంతో త్వరలో గుర్తిస్తారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ తగిన స్థాయిలో పోరాడుతుంది. మేము భయపడము. మేము వెనుకడుగు వేయము. ప్రజల కోసం, సత్యం కోసం మా పోరాటం కొనసాగుతుంది. లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు.. ఈ కార్యక్రమంలో అసంఘటిత కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు పఠాన్ అబూ ఖాన్ సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి మైనార్టీ జిల్లా అధ్యక్షులు జాకీర్ హుస్సేన్ నంద్యాల పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రజాక్ వలి కల్లూరు మండల అధ్యక్షులు చెన్నయ్య ఓర్వకల్ మండల అధ్యక్షులు విశ్వేశ్వర్ రెడ్డి జిల్లా కార్యదర్శి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## బీసీ సంక్షేమ సభను విజయవంతం చేయండి..

రాష్ట్ర బీసీ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు సంకారపు జయశ్రీ.

ఫోటో నెంబర్ 14



విశాలాంధ్ర ధర్మవరంబీబీ పట్టణంలోని పోలా ఫంక్షన్ హాల్లో ఈనెల 18వ తేదీన నిర్వహించే బీసీ సంక్షేమ సంఘమును విజయవంతం చేయాలని రాష్ట్ర బీసీ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు సంకారపు జయ శ్రీ తెలిపారు. ఈ సందర్భంగా వారి స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ మహాసభ ద్వారా ఐక్యమత్యమును చాటుకుందాము అని వారు పిలుపునిచ్చారు. బీసీలు, చేనేతలు కలిసి అత్యధిక ఓట్లతో ధర్మవరం ఎమ్మెల్యేగా, మంత్రిగా సత్య కుమార్ యాదవ్ను గెలిపించుకోవడం జరిగిందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ బీసీ మహాసభకు తెలంగాణ నుంచి బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని, ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత, ఎంపీ పార్థసారథి, మాజీ మంత్రి శంకర్ నారాయణ, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ , ఎమ్మెల్సీ మంగమ్మ హాజరవుతున్నట్టు తెలిపారు.వీరితోపాటు తెలంగాణ బీసీ జాతీయ నాయకులు శ్రీనివాసులు ,మానవ హక్కుల సంఘం అధ్యక్షులు చిరంజీవులు పాల్గొంటున్నారని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గం లో 50 సంవత్సరాలుగా బీసీ అభ్యర్థి లేకపోవడం బాధాకరమైన, మొన్న జరిగిన ఎమ్మెల్యే ఎలక్షన్లో బీసీ అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ను మనమందరము గెలిపించుకోవడం ఒక అదృష్టమని వారు తెలిపారు. భవిష్యత్తులో బీసీలకు చేనేత కార్మికులకు సమస్యలను పరిష్కరించుటలో, చేనేతను అభివృద్ధి బాటలో నడిపేందుకు మంచి అవకాశం ఈ మహాసభ అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుగంధర్ నీలూరి శ్రీనివాసులు గిర్రాజు శశిధర్ బోయ రవిచంద్ర బీసీ సంఘం అధ్యక్షులు జంగమన్న తో పాటు 50 మంది బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ధర్మవరం ఆర్పిఎఫ్ సిఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఈ. నాగేశ్వరరావు.



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం ఆర్పీఎఫ్ సిఐగా ఈ. నాగేశ్వరరావు పదవి బాధ్యతలను చేపట్టారు. వీరు గుంతకల్ ఆర్పీఎఫ్ విభాగం నుండి ధర్మవరం రైల్వే ఆర్పిఎఫ్ సిఐగా బదిలీపై వచ్చారు.గతంలో ఉన్నటువంటి బోయ రవికుమార్ గుంతకల్ రైల్వే అధికారుల ఆదేశాల మేరకు చిత్తూర్ ఆర్ పి ఎఫ్ సి ఐ గా బదిలీగా వెళ్లారు. ఈ సందర్భంగా ఇటీవలే చిత్తూరుకు బదిలీ అయిన బోయ రవికుమార్ కి ఘనంగా సన్మాన సభను ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ధర్మవరం రైల్వే నూతన ఆర్పిఎఫ్ సీఐ గా వచ్చిన ఈ నాగేశ్వరరావుకు కార్యాలయ సిబ్బంది, అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆర్పీఎఫ్ సీఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ రైల్వే ప్రయాణికులు రైల్లో ప్రయాణం చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని, పరిచయం లేని వ్యక్తులతో పరిచయాలు పెట్టుకోరాదని తెలిపారు. రైలులో ప్రయాణం చేసేటప్పుడు విలువైన వస్తువులతో ప్రయాణం చేయరాదని తెలిపారు. రైలులో మీకు ఏదైనా సమస్య ఏర్పడితే సమాచారాన్ని వెనివెంటనే మాకు తెలియజేసే పరిష్కరించబడుతుందని తెలిపారు. రైళ్లల్లో వివిధ రకాలుగా దొంగలు ఉంటారని, అప్రమత్తంగా ఉన్నప్పుడే మీరు సుఖవంతమైన ప్రయాణాన్ని చేస్తారని వారు తెలిపారు. రైల్వే ప్రయాణికులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ రైల్వే శాఖ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు.

## పంచాయతీ సెక్రెటరీపై వేటు..



:నంద్యాల జిల్లా గోస్పాడు మండలం దీబగుంట్ల గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఇంటి పన్నుల అమౌంట్ దుర్వినియోగం చేయడంతో సస్పెన్షన్ వేటు పడింది. గత నాలుగు నెలలుగా గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేస్తున్నాడన్న అభియోగాలు రావడంతో మండల పరిషత్తు అభివృద్ధి అధికారి, లు విచారణ చేసి,హౌస్ టాక్స్ దిర్వినియోగం జరిగినట్లు నివేదించడంతో పంచాయితీ కార్యదర్శి భాస్కర్ ను,జిల్లా కలెక్టర్ రాజా కుమారి గణీయా సస్పెన్షన్ చేసినట్లు జిల్లా పంచాయితీ అధికారి షెఫీవుల్ల తెలిపారు.

# అభివృద్ధికి చిరునామా సత్యకుమార్.

10 నెలల్లోనే ధర్మవరంలో అభివృద్ధి పవనాలు

- మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.

అభివృద్ధికి ఆకర్షితులై బీజేపిలోకి పెరుగుతున్న చేరికలు

కాషాయ కండువా కప్పుకున్న నేలకోట గ్రామ బీసీ, ఎస్సీ నాయకులు.



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం రూరల్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభివృద్ధికి చిరునామా అని , అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తున్నారని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరం మండలం నేలకోట గ్రామానికి చెందిన బీసీ మరియు ఎస్సీ సామాజిక వర్గ నాయకులు అదెప్ప, కోటప్ప వారి అనుచర వర్గం భారతీయ జనతా పార్టీ తత్వానికి ఆకర్షితులై, గురువారం భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు వీరు ఆకర్షితులయ్యారని, భాజపా నాయకత్వంపై నమ్మకంతో నేడు పార్టీలోకి చేరడం హర్షణీయమన్నారు. గత వైసీపీ పాలనలో ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని, ధర్మవరం ప్రజలు ఆ పాలనలో అనుభవించిన బాధలు ఇప్పటికీ మర్చిపోలేదన్నారు. గ్రామాల్లో రోడ్లు లేక ప్రయాణం కష్టమైన పరిస్థితులు, నీటి కొరత, వైద్యం లేని పరిస్థితులు ప్రజలను ఎంతో ఇబ్బందులకు గురి చేశాయన్నారు. కాని నేడు, మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ కృషితో గ్రామీణాభివృద్ధికి పునాదులు పడుతున్నారన్నారు. సిమెంట్ రోడ్లు, డయాలసిస్ సెంటర్లు, అమృత్ పథకం కింద మంజూరైన మునిసిపల్ అభివృద్ధి పనులు, మంచినీటి ప్లాంట్లు, బాలికల పాఠశాలల్లో మరుగుదొడ్లు, హ్యాండ్లూమ్ క్లస్టర్ల స్థాపన ు ఇవన్నీ గత 10 నెలల్లోనే జరిగిన అభివృద్ధి సంకేతాలని పేర్కొన్నారు. సత్యకుమార్ యాదవ్ ధర్మవరం ప్రజల గుండెల్లో ఉన్న నాయకుడని, ప్రజల మధ్య జీవించే, వారి బాధలు తెలుసుకునే ప్రజానాయకుడని కొనియాడారు. ఆయన నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పారదర్శకత, అభివృద్ధి, సంక్షేమం మీద నిలబడే పాలన అందించడానికి భాజపా సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ముందు ముందు నేలకోట గ్రామంలో సచివాలయం ఎదురుగా కొత్తగా నిర్మించిన రచ్చకట్టను ప్రారంభించిన హరీష్ బాబు. అనంతరం పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ భాజపా మోదీ గారి నేతృత్వంలో దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపిస్తోంది. అలాగే మన ధర్మవరం నియోజకవర్గంలో సత్యకుమార్ యాదవ్ తీసుకుంటున్న అభివృద్ధి చర్యలు, ప్రజలకు అందుబాటులో ఉండే శైలిలో పని చేయడం చూసి మేం ఎంతగానో ప్రభావితులమయ్యాం. కేవలం ఓట్లు వేయించే వాగ్దానాలకే పరిమితం కాకుండా, వాటిని నెరవేర్చే నాయకత్వం మాకు కావాలి. అందుకే మా అనుచర వర్గంతో కలిసి భాజపాలో చేరమన్నారు. ఈ కార్యక్రమంలో అంబాటి సతీష్, మైనార్టీ నాయకులు నబీ రసూల్, నేలకోట రాము, ఏకిల లక్ష్మీనారాయణ, ప్రకాష్ గౌడ్, ఏలుకుంట్ల లక్ష్మీనారాయణ, పోతుకుంట రాజు, సాకే చంద్ర మహేష్, నంద నాయక్ చిరంజీవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వక్స్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ.....మైనార్టీ మరియు ప్రజాసంఘాల ఆద్వర్యంలో ధర్నా...




నంద్యాల పట్టణం గాంధీ చౌక్ నందు బుధవారం వక్స్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ.....మైనార్టీ మరియు ప్రజాసంఘాల ఆద్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. మైనార్టీ, ప్రజాసంఘాల నాయకులతో ఫక్స్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా బీజేపీ మరియు కూటమి ప్రభుత్వాల తీరును నిరసిస్తూ పెద్ద పెట్టున నినాదాలు, నిరసన గళాన్ని వినిపించారు. ధర్నా కార్యక్రమానికి వైఎస్సార్సీపీ నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ ఛైర్పర్సన్ మాబున్నీసా, వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్బాష, ముస్లిం జేఏసీ, క్రిస్టియన్ జేఏసీ, ఎసీపీఐ, ఎంఐఎం, సీపీఐ, సీపీఎం, వివిధ ప్రజాసంఘాల నాయకులు హాజరై తమ నిరసన గళాన్ని వినిపించారు. ధర్నాను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష మరియు ముస్లిం మైనార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ... భారత దేశం విభిన్న మతాలు, కులాలు, భాషలు కలిగి అందరు ఒకే కుటుంబంగా ఉన్న పరిస్థితుల్లో బీజేపీ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల హక్కులను కాలరాసేందుకు వక్స్ సవరణ బిల్లును ప్రవేశపెట్టి తీవ్రంగా అన్యాయం చేసిందన్నారు. ముస్లిం మైనార్టీలను కేవలం ఓటుబ్యాంక్ రాజీకీయం కోసం, అధికారం కోసం వాడుకుంటున్నారని విమర్శించారు. వక్ఫ్బోర్డులో ముస్లిమేతరులకు అవకాశం కల్పించడాన్ని తప్పుపట్టారు. దేశంలో అందరం కలిసి సోదరుల్లా ఉంటే బీజేపీ ప్రభుత్వం మతాల మధ్యం చిచ్చుపెట్టేందు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యదేశంలో స్వేచ్ఛకు భంగంల కలిగించడం, అన్యాయాన్ని ప్రశ్నిస్తే జైల్లో పెట్టడం, నిరసనలు, ధర్నాలు చేపట్టాలంటే అనుమతులు లేకుండా అడ్డుకోవడం ఎన్నడూ లేదని అన్నారు. ఇది కేవలం కూటమి ప్రభుత్వ వైఖరికి నిదర్శనం అని తెలిపారు. నంద్యాల ముస్లిం మైనార్టీ సంక్షేమశాఖ మరియు న్యాయశాఖ మంత్రి ఇలాకాలలో వక్స్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మైనార్టీలకు అండగా నిలవాల్సిన పరిస్థితి ఉందని అందుకు వ్యతిరేకంగా మైనార్టీలకు న్యాయశాఖ మంత్రి న్యాయం చేయకుండా ఏవైపు ఉన్నాడో గ్రహించాలన్నారు. నాడు ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానాలు ఎక్కడికి పోయాయాని, పదవులుమాత్రమే కావాలా అని సూటిగా మంత్రిని ప్రశ్నించారు. వక్స్ సవరణ బిల్లుకు వైసీపీ మద్దతుల ఇస్తే అపద్దపు ప్రచారాలు చేయడం తగదన్నారు. టీడీపీ గోబెల్ ప్రచారం చేస్తున్నారన్నారు. ముస్లిం మైనార్టీల కష్టం మాకష్టం అని అందరం సమైక్యంగా ఉద్యమించి వక్స్ సవరణ బిల్లును వ్యతిరేకిద్దామని పిలుపునిచ్చారు. ఎన్నిశక్తులు వచ్చినా అడ్డుకున్నా మైనార్టీల పక్షాన నిలబడతామని పేర్కొన్నారు. మైనార్టీలకు నష్టం జరుగుతుంటే ముస్లిం పెద్దలు నోరు మెదపకపోవడం, ఉద్యమాన్ని నీరుగార్చేందుకు కుట్రలు చేయడం తగదన్నారు. వైఎస్సార్సీపీ ముస్లిం మైనార్టీలకు అండగా నిలబడి పోరాడుతుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎసీపీఐ నాయకులు, సీపీఐ, సీపీఎం, ముస్లిం జేసీ, ఎంఐఎం, ముస్లిం ప్రజాసంఘాల నాయకులు, నంద్యాల ముస్లిం మైనార్టీ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు, వైఎస్సార్సీపీ మైనార్టీ నాయకులు, క్రిస్టియన్ జేఏసీ నాయకులు, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## శింగనమల రైతులకు ఊరట డ్రిప్ పరికరాల పంపిణీలో ఎమ్మెల్యే శ్రావణి శ్రీ:-



శింగనమల,(శింగనమల నియోజకవర్గం నార్పల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సూక్ష్మ,సేద్య పరికరాల పంపిణీ కార్యక్రమంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా తీసుకున్న ఈ కార్యక్రమంలో, ఆమె డ్రిప్ సాగు ప్రాధాన్యతను వివరించారు. "డ్రిప్ విధానంతో నీటి వినియోగం తగ్గి,అధిక దిగుబడులు సాధ్యమవుతాయి. దీర్ఘకాలికంగా ఇది రైతుల ఆదాయాన్ని పెంచుతుంది," అని ఆమె పేర్కొన్నారు. పరికరాలు పొందిన రైతులు వాటిని సమర్థవంతంగా వాడాలని,ప్రభుత్వం తరఫున ఇలాంటి మద్దతు నిరంతరం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించిన నార్పల మండల టిడిపి నాయకుడు ఆకుల విజయ్ కుమార్ బాబుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.అన్ని సౌకర్యాలతో గ్రామీణ రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పరికరాల పంపిణీ చేపట్టడం ప్రశంసనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున రైతులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు,శ్రావణి శ్రీ అభిమానులు పాల్గొన్నారు. రైతులకు సాంకేతిక పరికరాల ద్వారా స్థిరమైన ఆదాయం వచ్చే విధంగా ప్రభుత్వంతో కలిసి తాము పనిచేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

## నార్పల బస్టాండ్‌లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉచిత చల్లని నీటి ఫ్రిజ్ శివకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం:-




శింగనమల,(: శింగనమల నియోజకవర్గంలో ని నార్పల మండలంలో వేసవి వేడి తీవ్రంగా పెరిగిన నేపథ్యంలో,బస్టాండ్ వద్ద బస్సులు,ఆటోలకు ఎదురుచూస్తున్న వందలాది మంది ప్రజలకు శివకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ శుభవార్త చెప్పింది.ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఉచితంగా చల్లని త్రాగునీరు అందించేందుకు ముందుకొచ్చింది.శివకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శివ కృష్ణ చౌదరి చేపట్టిన ఈ కార్యక్రమం భాగంగా,నార్పల బస్టాండ్ ప్రాంగణంలో ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అందరికీ త్రాగడానికి చల్లని నీరు లభించనుంది.ఇప్పటి వరకు అక్కడ హోటళ్లలోకి వెళ్లి తాగడానికి నీరు అడగాల్సిన పరిస్థితి ఉండగా, ఇప్పుడు అందరికీ సులభంగా అందుబాటులోకి రానుంది. ఈ సేవకు శ్రీకారం చుట్టుతున్న ఉచిత నీటి ఫ్రిజ్‌ను రేపు ఉదయం 9:30 గంటలకు అధికారికంగా ప్రారంభించనున్నారు.ఈ కార్యక్రమంలో భాగస్వాములై సత్కార్యానికి తోడ్పడాలని శివకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సమిష్టిగా ప్రజలను ఆహ్వానిస్తోంది.

## నార్పలలో బస్ షెల్టర్ నిర్మించండి - ఎమ్మెల్యేకు సిపిఐ నాయకుల వినతి:-



శింగనమల,: శింగనమల నియోజకవర్గం నార్పల మండల కేంద్రంలోని కీలక సమస్యల పరిష్కారానికి సంబంధించి,ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి సిపిఐ నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా పాత బస్టాండ్ వద్ద బస్ షెల్టర్ లేక ప్రజలు తీవ్ర అసౌకర్యాలు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు.వెంటనే బస్ షెల్టర్ నిర్మాణం చేపట్టాలని కోరారు. అదేవిధంగా,నార్పల పంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు ఎస్సీ రిజర్వ్ కింద ఉండటంతో,ఎస్సీ అభ్యర్థికే కేటాయించాలన్న అభ్యర్థన చేశారు.కొత్త బస్టాండ్ నుండి నార్పల క్రాసింగ్ వరకు రోడ్డు విస్తీర్ణ అవసరమని తెలిపారు. అదనంగా,అర్హులైన వారికి రేషన్ కార్డులు,పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని, కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతు ఖాతాలో రూ.20,000 జమ చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర్, సహాయ కార్యదర్శి చాపల రామాంజి,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పెద్ద పెద్దయ్య,నారాయణప్ప, సూరి,శరత్ తదితరులు పాల్గొన్నారు.

## నార్పలలో ఎమ్మెల్యే బండారు శ్రావణి అధికారులపై ఆగ్రహం.!

సీనియర్ పాత్రికేయుడితో ఎమ్మెల్యే వాగ్వాదం.!

మండలస్థాయిలో చర్చనీయాంశంగా మారిన ఘటన.!



శింగనమల: శింగనమల నియోజకవర్గం, నార్పల మండలంలోని ప్రభుత్వ బాలల పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన డ్రిప్ మరియు స్ప్రింక్లర్ పరికరాల పంపిణీ కార్యక్రమం అనుకోని వివాదానికి దారితీసింది.ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, పులసల నూతల గ్రామం నుండి వచ్చిన విద్యుత్ సంబంధిత సమస్యను వినిన వెంటనే,సంబంధం లేని పంచాయతీ కార్యదర్శి మరియు ఈఓఆర్డీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.వాస్తవానికి సమస్య విద్యుత్ శాఖకు సంబంధించినదైనా,ఎమ్మెల్యే అనవసరంగా ఇతర శాఖల అధికారులను టార్గెట్ చేయడం చర్చనీయాంశంగా మారింది.ఒక దశలో తన ఆగ్రహాన్ని నియంత్రించుకోలేక, అక్కడే ఉన్న సీనియర్ పాత్రికేయుడితో వాగ్వాదంలో కూడా పాల్గొన్నారు.ఈ ఘటనపై మండలస్థాయిలో చర్చ జరుగుతోంది.ప్రజా ప్రతినిధిగా బాధ్యతాయుతం గా వ్యవహరించాల్సిన ఎమ్మెల్యే ఈ రీతిలో స్పందించడం మండల ప్రజల్ని ఆశ్చర్యపరిచింది.

## గాలి,వానలకు పడిపోయిన అరటి తోటలను సందర్శించి,పరిశీలించి,రైతులను పరామర్శించిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

తాడిమర్రి :శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం,తాడిమర్రి మండలం, పిన్నదరి గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు ఆకుల రంగనాయకులు,ఆకుల హరి కలసి 16 ఎకరాలు అరటి తోటను సాగు చేశారు. అయితే నిన్నటి రోజు రాత్రి కురిసిన తీవ్రమైన గాలి వానల కారణంగా 6 ఎకరాలు నష్టపోయారు. అదే గ్రామానికి చెందిన వికలాంగుడు రైతు లోకేష్ కూడా 2 ఎకరాలు ప్రకృతి విపత్తుకు గురై నష్టపోయారు. ఇరువురి తోటలను ఆ రైతులతో కలిసి చిలకం మధుసూదన్ రెడ్డి సందర్శించి,రైతులను పరామర్శించి వారికి జరిగిన నష్టం గురించి వివరంగా తెలుసుకున్నారు. వారికి జరిగిన నష్టపరిహారాన్ని కచ్చితంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం హార్టికల్చర్ శాఖ అధికారులతో మాట్లాడారు. దానికి వారు కూడా సానుకూలంగా స్పందించి రైతులకు తగిన సాయం అందించేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి దూది జయరామాంజనేయులు ,మండల అధ్యక్షులు ఎర్రమల మోహన్ గౌడ్ , డీలర్ రామచంద్ర రెడ్డి, గోపాల్,శ్రీకాంత్, శ్రీనివాసులు బిజెపి నాయకులు రమణ, శ్రీనివాసులు ఫీల్డ్ అసిస్టెంట్ రాజశేఖర్ లు కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది.

## అఖిల భారత కిసాన్ సభ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం అధ్యక్షుడు దాఫెదార్ చిన్నప్ప యాదవ్:-




శింగనమల,(: అఖిల భారత కిసాన్ సభ 30వ జాతీయ మహాసభల రెండవ రోజు సమావేశాలు తమిళనాడులోని నాగపట్నం లో ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా సభా ప్రాంగణానికి "కామ్రేడ్ మాజీ జాతీయ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అతుల్ కుమార్ అంజన్" పేరును కలిపి సభ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి రైతు సంఘం నేతలు విశేషంగా పాల్గొన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవివి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై,ఆంధ్రప్రదేశ్‌లో సాగిన రైతు ఉద్యమాల నేపథ్యంలో తన ప్రసంగాన్ని కొనసాగించారు.అలాగే భవిష్యత్తులో చేపట్టాల్సిన రైతు తీర్మానాలపై తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు.రాష్ట్ర గౌరవాధ్యక్షులు కామ్రేడ్ రామచంద్రయ్య గారి నేతృత్వంలో అనంతపురం జిల్లా నుండి వచ్చిన బృందం సభలో ఆకట్టుకునేలా పాల్గొంది.ఈ బృందంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు దఫేదార్ చిన్నప్ప యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు, సీనియర్ నేత వై.సూర్య నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు వి. వెంకట్రాముడు యాదవ్, నరసింహులు,ఉమర్ తదితరులు ఉన్నారు.ఈ మహాసభలు దేశవ్యాప్తంగా రైతుల సమస్యలు,హక్కుల కోసం చేపట్టాల్సిన పోరాటాలపై చర్చలకు వేదికవుతున్నాయని,రాష్ట్ర స్థాయిలో భాగస్వామ్యం వహించడం గర్వకారణమని నాయకులు తెలిపారు.

## అక్రమంగా తొలగించిన వివో ఏ లను
# విధుల్లోకి తీసుకోవాలి..... సిఐటియు
### వెలుగు కార్యాలయానికి తాళం వేసిన సిఐటియు నాయకులు




నంద్యాల జిల్లా బేతంచర్ల : బేతంచర్ల మండలంలో అక్రమంగా తొలగించిన వివో ఏ లను విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు మండల నాయకులు ఎన్ వెంకట రమణ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నుండి వెలుగు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వెలుగు కార్యాలయంలోకి ప్రవేశించి ఏపిఎం పై నినాదాలు చేశారు. వెలుగు సిబ్బంది కార్యాలయం అధికారులను బయటకు పంపించి వెలుగు కార్యాలయం కు తాళం వేసి నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఈ సందర్భంగా వివో ఏ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య,సిఐటియు మండల నాయకులు వైబి వెంకటేశ్వర్లు,మధు శేఖర్ లు మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో పనిచేస్తున్న వివోఏలను గ్రామ ఐక్య సంఘాలలో ఎలాంటి తీర్మానాలు లేకుండా, గ్రామ ఐక్య సంఘాలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మండల సమైక్యల తీర్మానం చేసి ఎ పి యం అక్రమంగా తొలగించడం చాలా దారుణం అన్నారు. వివో ఏ లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఏపీఎం నిబంధనలకు విరుద్ధంగా వివో ఏ లను తొలగించడం ఎంత వరకు సమాజమని వారు ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వస్తే గత ప్రభుత్వ హాయంలో ఉన్న నిర్బంధాలు ఉండవని సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మి ఓటు వేస్తే చిరుద్యోగులు అయినా వివో ఏ లను తొలగించడం అన్యాయమని వారు అన్నారు. తొలగింపుల్లో, నియామకాల్లో ఏపీఎం, సీసీలు ఎటువంటి జోక్యం తగదని గ్రామైక్య సంఘాల అభిప్రాయం మేరకే ఇవి జరగాలని కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ ఇప్పటికీ ఎవరిని కొనసాగించే పరిస్థితి లేదన్నారు. హైకోర్టు తీర్పును కూడా అమలు చేయని పరిస్థితి మండలంలో ఉందన్నారు. తక్షణమే తొలగించిన వివోలను వెంటనే విధులకు తీసుకోవాలని లేని పక్షంలో నిరాహార దీక్షలకు కూర్చోడానికైనా సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివో ఏలు మరియు గ్రామ ఐక్య సంఘాల లీడర్లు, సభ్యులు, సిఐటియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కమిషనర్‌ను కలిసిన రాష్ట్ర 'దిశ' కమిటీ సభ్యుడు



కర్నూలు : నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబును రాష్ట్ర అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షక 'దిశ' కమిటీ సభ్యులు పేరపోగు చిన్న పవన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో కలిసి, శాలువా కప్పి సత్కరించారు. ఇటీవల దిశ కమిటి సభ్యులుగా నియమించిన పవన్‌ను కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు.

## వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి :అవాజ్




నంద్యాల జిల్లా డోన్ : ఏప్రిల్ 15:- డోన్ పట్టణంలోని అవాజ్ కార్యాలయంలో, బీరువాల సలాం అధ్యక్షతన జరిగిన, ఈ సమావేశంలో డోన్ నియోజకవర్గ అధ్యక్ష, కార్య దర్శులు జలదుర్గం రసూల్, యస్.ఏ చిన్న రహిమాన్ , డి. అక్బర్ బాష మాట్లాడుతూ, బి.జేపీ ఎన్డీయే ప్రభుత్వాలు, ఏప్రిల్ 5 వతేదీన అర్ధరాత్రి వక్ఫ్ సవరణ చట్టము తీసుకొని వచ్చారని దానికి రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. ఈ చట్టాన్ని, రద్దు చేయాలని, సుప్రీంకోర్టు కు కొన్ని రాజకీయ పార్టీలు, ముస్లిం పర్సనల్ లా బోర్డు, మరియు, ప్రజా సంఘాలు, సుప్రీకోర్టుకు ఆశ్రయించడం జరిగిందన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశమని, ప్రపంచానికి చాటిన ప్రజలమధ్య, హలాల్, పేరుతో, హిజాబ్ పేరుతో, ఆహారం పేరుతో, ట్రిపుల్ తలాక్ పేరుతో, ముస్లిం మైనారిటీల పై భౌతిక దాడులు చేస్తుంటే, వాటిని ఖండించకుండా, రాష్ట్ర ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషించడం సరైనది కాదన్నారు. నరేంద్ర మోడీ ముస్లింలకు న్యాయ చేస్తామని మాయ మాటలు చెబుతున్నారు. ఈ చట్టం ముస్లింలకు నష్టమే తప్ప లాభం లేదు.భారత దేశం లో అధిక భూములు ఉన్న సంస్థలు మూడు ఉన్నవి. మిలిటరీ భూములు, రైల్వే రంగం, వక్ఫ్ బోర్డు, భూములు ఉన్నాయని, వక్ఫ్ ఆస్తులపై, నరేంద్రమోదీ గారి కన్ను పడిందని, ఈఆస్తులను కార్పొరేట్ సంస్థలను కట్టబెట్టుకు, మోడీ ప్రభుత్వం సిద్ధమైనదని, ముస్లింల పైన కపట ప్రేమ చూపిస్తున్నారని అవాజ్ నాయకులు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్ బాష, నూరు బాష, మహబూబ్, ఆయేషా, ఖాజా, రఫీ, హుస్సేన్ పాల్గొన్నారు

## మంగళగిరి ప్రజావేదిక కార్యక్రమంలో
## పాల్గొన్న ఏపీ సీడ్స్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



నంద్యాల జిల్లా డోన్ :అమరావతి మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన "ప్రజావేదిక" కార్యక్రమంలో లిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిధర్మవరం వ ం న ే ్న సుబ్బారెడ్డి తో



పాటు... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ సురేంద్ర , కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి.వి.జి.కుమార్ లి ప్రజావేదిక కు వచ్చిన అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు వారి నుండి నేరుగా సమస్యలను అడిగి తెలుసుకొని, అర్జీదారుల నుంచి వచ్చిన ప్రతి అంశాన్ని పరిశీలించి, సంబంధిత అధికారులకు వెంటనే పంపిస్తూ పరిష్కార దిశగా చర్యలు తీసుకున్నారు.

# ధర్మవరంలో బీజేపీలోకి పలువురి చేరిక.
### అరచేతితో సూర్యుడిని ఆపలేరు బీజేపీలోకి చేరికల ఆపలేరు.
### - మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.



ధర్మవరం శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం రూరల్ మండలంలోని చిన్నూరు బత్తలపల్లి గ్రామానికి చెందిన గడుపుటి నాగభూషణం గారి ఆధ్వర్యంలో, ధర్మపురి మాజీ సర్పంచ్ వెంకటరాముడు మరియు మాజీ సర్పంచ్ పులమరాజుల వారి అనుచరులతో కలిసి మంగళవారం భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. వీరికి మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు గారు పార్టీ కండువా కప్పి గౌరవంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి బలమైన నాయకత్వంలో ధర్మవరం నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ అభివృద్ధి చూసి ఆకర్షితులైన గడుపుటి నాగభూషణం, వెంకటరాముడు, పులమరాజులు గారు తమ అనుచరులతో కలిసి బీజేపీలో చేరడం ఎంతో హర్షకరం అని తెలిపారు. అలాగే, అరచేతితో సూర్యుడిని ఆపలేని విధంగా, బీజేపీలోకి ప్రజలు వేలం వేలుగా చేరడాన్ని ఎవరూ ఆపలేరు అని ధీమా వ్యక్తం చేశారు. కొత్తగా పార్టీలో చేరిన నాయకులకు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో పార్టీలో ఈ విధమైన చేరికలతో ధర్మవరం నియోజకవర్గంలో బీజేపీ మరింత బలోపేతం కానుందని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, రూరల్ మాజీ అధ్యక్షులు భక్తవత్సలా నాయుడు, నేలకోట రామ్మోహన్, మైనార్టీ నాయకులు నబి రసూల్, బోయ చిన్న లింగమయ్య, బోయ గంగాధర్, పోతుకుంట రాజు, ఏకిల లక్ష్మీనారాయణ కార్యకర్తలుపాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి
### అభివృద్ధి పనులపై అధికారులకు
### కలెక్టర్ కీలక ఆదేశాలు




శ్రీకాకుళం : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి, పరిపాలనాపరమైన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశిస్తూ కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం సమగ్ర సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో భూ పరిపాలన, తాగునీటి సరఫరా, ఐసీడీఎస్, గ్రామ సచివాలయాల పనితీరు వంటి కీలక అంశాలపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన అధికారులను హెచ్చరించారు. మండల స్థాయి అధికారులు తమ మండల కేంద్రాల్లో, జిల్లా స్థాయి అధికారులు కలెక్టర్ కార్యాలయంలో పాల్గొన్నారు. సమావేశంలో భూ పరిపాలన, సమగ్ర శిశు అభివృద్ధి కార్యక్రమం, పట్టణ ప్రాధికార సంస్థలు, గ్రామీణ నీటిపారుదల, పంచాయతీరాజ్, గ్రామ సచివాలయ వ్యవస్థ, ఆంధ్ర ప్రదేశ్ సేవా, మీ సేవా వంటి శాఖల పనితీరు సమీక్షించారు. భూ పరిపాలన అంశాలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ఫిర్యాదుల పరిశీలనను ప్రామాణికంగా డివిజన్ల స్థాయిలో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఆక్రమణల క్రమబద్ధీకరణ, గృహ స్థలాల పునఃపరిశీలన, ప్రాథమిక గ్రామాల పునఃసర్వే, ప్రభుత్వ భూముల వివరాలు, నీటి పన్ను వసూళ్లపై సమీక్ష కొనసాగింది. వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మున్సిపల్ కమిషనర్లు, జిల్లా ప్రణాళికాధికారి, గ్రామీణ నీటిపారుదల అధికారుల మధ్య సమన్వయం తప్పనిసరిగా ఉండాలన్నారు. పల్లె పండుగ నేపథ్యంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో మెటీరియల్ కాంపోనెంట్ వినియోగాన్ని గ్రామ స్థాయి ఇంజినీర్లు, సహాయ ఇంజినీర్ల వద్దే పర్యవేక్షించాలన్నారు. ప్రధానమంత్రి సూర్య గృహ పథకంలో బ్యాంకులు, కాంట్రాక్టర్ల వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమగ్ర శిశు అభివృద్ధి కేంద్రాల్లో మరుగుదొడ్లు, విద్యుత్, తాగునీటి వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను కోరారు. గ్రామ సచివాలయ వ్యవస్థలో కొత్త విధానాలను అమలు చేయడంలో ఉద్యోగుల హాజరు, సర్వేలు ముఖ్యమని తెలియజేశారు. పరిశుభ్రతపై, ప్రత్యేకించి ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రమేయం ఉన్న కమిటీల పనితీరు పర్యవేక్షించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార స్థితిగతులు, పరిష్కరించిన ఫిర్యాదుల పరిశీలన, ఆంధ్ర ప్రదేశ్ సేవా, మీ సేవా దరఖాస్తులపై సమగ్ర సమీక్ష జరిగింది. సమీక్షకు ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వరరావు, జడ్పీ సీఈఓ శ్రీధర్ రాజా, డీపీవో భారతి సౌజన్య, వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాథ స్వామి, ఐసిడిఎస్ పీడి బి.శాంతి శ్రీ, డ్వామా పీడీ సుధాకర్, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ కృష్ణమూర్తి, హౌసింగ్ పీడీ నగేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ కిరణ్ కుమార్, జిల్లాలోని ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, జిల్లా, మండల స్థాయి అధికారులు, తదితరులు హాజరయ్యారు.

## పార్నపల్లిడ్యాంలో 520 మంది మత్స్యకార కుటుంబాలు
# చేపల పట్టే వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు

మత్స్యకార కుటుంబాలకు డబ్బులు
డిమాండ్ చేస్తున్న ఆర్వేటి ఆనంద్
కులాలు,మతాలు పేరుతో రెచ్చగొట్టడం
మంచి సంస్కృతి కాదు
ఇక ఆర్వేటి ఆనంద్ దౌర్జన్యాలను
ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోము
పార్లపల్లి డ్యాం మత్స్యకారుల సంఘం నేతలు
నిన్నటి ఆరోపణలను తీవ్రస్థాయిలో ఖండించిన
ధర్మవరం నియోజకవర్గకురుబ సంఘం నేతలు



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండలంలో ఆర్వేటి ఆనంద్ మత్స్యకార కుటుంబాలపై చేస్తున్న దౌర్జన్యాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తక్షణమే మత్స్యకార కుటుంబాలకు ఆర్వేటి ఆనంద్ క్షమాపణ చెప్పాలని కురుబ సంఘం నేతలు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నిన్నటి రోజున భారతీయ జనతా పార్టీ నాయకులు కులాలు మతాల పేరుతో ప్రెస్ మీట్ లు పెట్టడం మంచి పద్ధతి కాదని అక్కడ జరిగిన వాస్తవాలను వెళ్లి మత్స్యకార కుటుంబాలను అడగాలని కురుబ సంఘం నేతలు సూచించార ఆర్వేట్ ఆనంద్ అనే వ్యక్తి తన అహంకారంతో దాదాపు 30 సంవత్సరములుగా పార్నపల్లి డ్యాం లో మత్స్య కార వృత్తిపై జీవిస్తున్న 520 కుటుంబాలపై దౌర్జన్యం చేస్తూ బిజెపి పెద్దల పేర్లు చెప్పుకొని డబ్బులు డిమాండ్ చేస్తున్నారని,వాటిని ఎదుర్కొన్నందుకే కులాలు మతాల పేరిట ఆజ్యం పోస్తున్నారని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆర్వేటి ఆనంద్ దౌర్జన్యాలను ఒప్పుకునే ప్రసక్తే లేదని కురుబ సంఘం నేతలు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ బీసీలకు అండగా ఉండే పార్టీనేనని అయితే దౌర్జన్యాలు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బీసీ సంఘాల నాయకులు హెచ్చరించారు

### మత్స్యకార కుటుంబాలపై దౌర్జన్యం చేయాలని చూస్తే సహించబోము

అదేవిధంగా మత్స్యకార వృత్తిలో ఉన్న మేము ఆర్వేటి ఆనంద్ కు ఒక్క నయా పైసా కూడా ఇచ్చే ప్రసక్తేలేదని ఇది 520 మంది మత్స్యకార కుటుంబాలకు చెందిన ఆస్తిని దీనిలో ఏఒక్క నాయకునికి సంబంధం లేదని మత్స్యకార సంఘం నేతలు అన్నారు. మొదటిగా ఆర్వేటి ఆనంద్ మత్స్యకార కుటుంబాల వద్దకు వచ్చి కొంతమంది బిజెపి నేతల పేర్లు చెప్పి వారిని కలిసేంతవరకు ఇక్కడ చేపలు పట్టరాదని అల్టిమేటంజారీ చేయడం జరిగిందని దాన్ని తిప్పి కొట్టినందుకే తాడిమర్రి మండల తెదేపా కన్వీనర్ కూచిరాముపై లేనిపోని అభాండాలు వేస్తున్నారని అసలు ఈ విషయంలో అతను జోక్యం చేసుకోలేదని మత్స్యకార కుటుంబాలకు అండగా నిలబడినందుకే కూచి రాముపై అగ్రవర్ణాల దౌర్జన్యం అనడం నీతి బాహ్యమైన మాటలని వీటిని మత్స్యకార కుటుంబాలు తీవ్రస్థాయిలో ఖండిస్తున్నామని వారు అన్నారు ఏది ఏమైనా ఆర్వేటి ఆనంద్ దౌర్జన్యాలనుపూర్తిస్థాయిలో అడ్డుకుంటామని మత్స్యకార కుటుంబాల వారు అన్నారు

## ధర్మవరం పట్టణంలో మే 14న ప్రారంభమయ్యే
## అయ్యప్ప స్వామి దేవాలయం ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి
### - మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.



ధర్మవరం శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో మే 14వ తేదీన ప్రతిష్టాత్మకంగా ప్రారంభం కానున్న అయ్యప్ప స్వామి దేవాలయ మహోత్సవాన్ని పురస్కరించుకొని, ఆలయం పరిసర ప్రాంతాల్లో అవసరమైన ఏర్పాట్లపై అధికారులు కృషి ప్రారంభించారు. ఈ రోజు ఉదయం ఆలయ కమిటీ సభ్యులు శ్రీ బి.వి. ప్రకాష్ గారు, పి.జె. విజయ్ కుమార్ (గురు స్వామి) కలిసి మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు గారిని కలిసి వివిధ అభివృద్ధి అంశాలపై విజ్ఞప్తి చేశారు. ఆలయానికి వెళ్లే రహదారి మరమ్మత్తు, వీధిదీపాల నిర్వహణ, కాలువల శుభ్రత, అదనపు విద్యుత్ లైటింగ్ ఏర్పాటు వంటి అంశాలపై తక్షణమే స్పందించిన హరీష్ బాబు , మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తో కలిసి స్వయంగా ఆలయ ప్రాంగణాన్ని సందర్శించారు. ఆలయం అభివృద్ధి పనులు, భద్రతా చర్యలు, తాగునీటి సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి ఏర్పాట్లను సమీక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించే దిశగా మున్సిపల్, విద్యుత్, పోలీస్, ఆరోగ్యశాఖల మధ్య సమన్వయంతో ఏర్పాట్లు చేపడతామని హామీ ఇచ్చారు. మే 14న అయ్యప్ప స్వామి ఆలయం ప్రారంభోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు హాజరవుతారని అంచనా వేయబడింది. అందుకు అనుగుణంగా అన్ని విభాగాల్లో పనులను వేగంగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.

## గర్భిణీలకు అన్నదానం చేసిన
# ముస్లిం మైనారిటీ సోదరులు



సోమందే పల్లి : మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణిలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ ప్రతి మంగళవారం వివిధ ఆరోగ్య పరీక్షలకు వచ్చే గర్భిణి స్త్రీలకు నెలలో మూడు మంగళవారాలు అన్నదానం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అన్నదాతలు,ఇందులో భాగంగా ప్రతి నెల మూడవ మంగళవారం సోమందేపల్లికి చెందిన ముస్లీం మైనారిటీ సోదరులు గత నెలలో,రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని గర్భిణీలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మంగళవారం గర్భిణీలకు, ప్రభుత్వ వైద్యులు



ఓంకార్,సిహెచ్ ఓ రవీంద్ర సమక్షంలో,జామీయా మసీదు కార్యదర్శులు అక్రమ్ బాషా,యూడి కుళ్ళాయప్ప,అన్సర్ బాషా,హాజీ అక్బర్,వాజిద్ ల ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం నిర్వహించారు. గర్భవతిగా ఉన్న ప్రతి అమ్మకు కడుపు నిండా అన్నం పెట్టి,రాబోయే తరం ను బలవంతులుగా చేయడమే తమ లక్ష్యమని ముస్లిం సోదరులు అన్నారు.ఈ కార్యక్రమంలో మేస్త్రీ చాంద్ బాషా,చికెన్ షాపు అబ్దుల్లా,మహబూబ్ బాషా,వెల్డింగ్ షాపు షాషా,ఈద్గా కమిటి ప్రచార,సమాచారా ప్రతినిధి బాబాఫక్రోద్దిన్,త్యాగి తదితరులు పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డులో ప్రతిభ కనపరిచిన
## డోన్ విద్యార్థులు జోనాథన్, సూసన్ గ్రేస్



నంద్యాల జిల్లా డోన్ : గిన్నిస్ వరల్డ్ రికార్డులో డోన్ పట్టణ నివాసి కొండెపోగు ఇసాక్ మరియు ఎస్తేరు రాణి ల కుమారుడు కొండేపోగు జోనాథన్ 14 సం.లు సాన్జో పాఠశాలలో తొమ్మిదవ తరగతి మరియు కొండేపోగు సూసన్ గ్రేస్ 11 సం. లు పట్టణంలోని సాంజో పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నారు. హలేల్ మ్యూజిక్ స్కూల్ విజయవాడ వ్యవస్థాపకులు అగస్టిన్ దండింగి వేణుగోపాల్ గారి ఆధ్వర్యంలో డిసెంబర్ 1 2024 లో కీబోర్డ్ వాయిస్తూ ఇన్స్టాగ్రామ్ లో 1046 మంది అప్లోడ్ చేస్తూ రికార్డ్ చేయడం జరిగింది. ఇప్పటివరకు ఎవ్వరు ఇలాంటి రికార్డ్ చేయలేదు. దీన్ని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ వారు గుర్తించడం జరిగింది. అందుకుగాను ఏప్రిల్ 14 2025 న హైదరాబాదులో గిన్నిస్ రికార్డ్ వారు పాల్గొన్న విద్యార్థులందరికీ అగస్టిన్ దండింగి వేణుగోపాల్ గారి చేతుల మీదుగా సర్టిఫికెట్ మరియు మెడల్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి బ్రదర్ అనిల్ కుమార్ , సుజాత రాయ్, ఆనంద్ రాజేంద్రన్ , ముఖ్య అతిథులుగా విచ్చేసినారు.

## జూనియర్ రెడ్ క్రాస్ విభాగం
# ఏర్పాటు ప్రథమ చికిత్స పై అవగాహన



శ్రీకాకుళం : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీకాకుళం జిల్లా శాఖ వారు, శ్రీకాకుళం జిల్లా జాయింట్ కలెక్టర్ సూచనల మేరకు స్థానిక సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో జూనియర్ రెడ్ క్రాస్ విభాగం ప్రారంభించి మరియు జూనియర్ రెడ్ క్రాస్ వాలంటీర్స్ కు ప్రథమ చికిత్స పై మరియు సిపిఆర్ పై తన కార్యక్రమం చేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్, పి.జగన్మోహన్ రావు, స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ ప్రభావతి ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమం ప్రారంభించారు. జూనియర్ రెడ్ క్రాస్ ద్వారా చేయవలసిన కార్యక్రమాల మరియు ఆవశ్యకత, అలాగే ప్రథమ చికిత్సలో ఉన్న సిపిఆర్, రికవరీ, యాంటీషాక్, ఎలక్ట్రికల్ షాక్, స్నేక్ బైట్ హార్ట్ ఎటాక్ తదితర






అంశాల్లో ప్రథమ చికిత్స చేసి ఎలా బ్రతికించాలో జిల్లా రెడ్ క్రాస్ ప్రోగ్రాం మేనేజర్ గొలివి రమణ శిక్షణ విద్యార్థులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహన్ రావు జూనియర్ రెడ్ క్రాస్ వాలంటీర్స్ ను ఉద్దేశించి నేటి కాలం విద్యార్థులు విద్యతో పాటు సమాజ సేవకు ముందుండాలని మరియు ప్రథమ చికిత్స నేర్చుకుని, రెడ్ క్రాస్ ద్వారా మరిన్ని సేవలు చేయాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో సెయింట్ జోసెఫ్ స్కూల్ జూనియర్ రెడ్ క్రాస్ కన్వీనర్స్ పి.రామకృష్ణ మాస్టర్, ఈ రమాదేవి మేడం, రెడ్ క్రాస్ స్టాఫ్, ఉమా శంకర్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

